స్థాపితము 1926 రిజిష్టర్ నెం. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 168 * హైదరాబాదు 25—6—1963 మంగళవారము * 4 పేజీలు 7 నయాపైసలు

162283

ఢిల్లీకి రక్షణ మంత్రి వై. బి. చ్యవన్ రాక

న్యూఢిల్లీ, జూన్ 24

బొంబాయి నుండి రక్షణ మంత్రి వై. బి. చ్యవన్ నిన్నటికిఢిల్లీ చేరారు. విమానాశ్రయంలో రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి కె. రఘురామయ్య, మూడు సాయుధబలాల అధిపతులు రక్షణ మంత్రిత్వాంగ ఉన్నతాధికారులు వీరికి స్వాగతం చెప్పారు.

శ్రీ చ్యవన్ రేపటినుండి తమ కార్యాలయపుపనిని చూచుకుంటారు. శనివారం నాడు డెహ్రాడూన్ వెళ్ళి భారత సైనిక అకాడమీలో శిక్షణ పొందిన జట్టు జరిపే సైనిక విన్యాసాల తిలకిస్తారు.

జంజిబార్ దీవులకు స్వపరిపాలన

జంజిబార్, జూన్ 24

తూర్పు ఆఫ్రికా తీరంపైగల జంజిబార్ దీవుల సముదాయానికి నేడు స్వపరిపాలన లభించింది. నేడు ఈ దీవుల తొలి ప్రధాని షేక్ మహ్మద్ షుమ్టె మరో ముగ్గురు మంత్రులు బ్రిటిష్ రెసిడెంట్ సర్ జార్జి మూరిగ్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు.

ఈ స్వపరిపాలనోత్సవ సందర్భంగా సర్జియన్ అధికారపు కోటా పటాలంలోని రెండు బ్రిటిష్ రెజిమెంటులు 21 తుపాకుల మోశాయి.

రష్యా మండి సైనిక సామగ్రి సంపాదనకు కృషి

దక్షిణ ఆఫ్రికా జైళ్లలో 67,637 మంది నిర్బంధం

జోహాన్స్‌బర్గు, జూన్ 24

నిషిద్ధ రాజకీయ పక్షమయిన పాన్ అమెరికన్ కాంగ్రెసులో సభ్యత్వం కలదన్న కారణముగా దక్షిణ ఆఫ్రికాలో ఆఫ్రికన్ల విచారణ దైనందిన సంఘటనగా తయారయినది.

మొత్తం 67637 మంది జైళ్లలో ఉన్నారు. సుమారు ప్రతి 236 మంది దక్షిణాఫ్రికన్‌లకు ఒక్కరు కటకటాల వెనుకఉన్నారు.

పదివేలమందికి పైగా విచారణ కోసం నిరీక్షిస్తున్నారు.

5 వేల నుండికి పైగా ప్రధానముగా ఆఫ్రికన్‌లు- దేశభద్రతకోసం అరెస్టు చేయబడ్డారు.

ఇటీవల పార్లమెంటులో న్యాయశాఖా మంత్రి వెల్లడించిన సంఖ్యావివరాల ప్రకారం 690 మందిపై చర్య గయికొనబడింది.

ప్రపంచంలోకెల్ల దక్షిణ ఆఫ్రికా శాంతికాముక దేశమని న్యాయశాఖా మంత్రి ప్రస్తుత పార్లమెంటు సమావేశములో పదేపదే చెప్పారు.

1951 నుండి 1961 వరకు అంటే పది సంవత్సరాలలో సుమారు 3,500,000 ఆఫ్రికన్‌లు విచారింపబడ్డారు.

1961లో ప్రతిరోజూ వెయ్యి మందికిపైగా విచారింపబడ్డారు.

నేషనల్ టెలెక్స్ సర్వీస్

కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి జగజీవన్ రామ్ ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, జూన్ 24

బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసులమధ్య ఆటోమేటిక్ డయలింగ్ టెలిప్రింటరు సంబంధాన్ని ఏర్పరచే నేషనల్ టెలెక్స్ సర్వీస్‌కు కేంద్ర రవాణా కమ్యూనికేషన్స్ మంత్రి జగజీవన్ రామ్ ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ జగజీవన్ రామ్ మరియు పశ్చిమ బెంగాల్, మద్రాసు, మహారాష్ట్ర ముఖ్యమంత్రులు పరస్పరము సందేశాల పంపుకున్నారు.

భారతదేశంలోని చైనీయులు

హాంకాంగ్ పత్రికలో బొమ్మల వ్యాసం

న్యూఢిల్లీ, జూన్ 24

భారతదేశంలోని చైనీయులు యిక్కట్ల పాలవుతున్నారని చైనా చేసిన ఆరోపణలు హాంకాంగ్ నుంచి చైనాభాషలో వెలువడే పత్రిక ది హాంకాంగ్ పైమ్సు నిరాధారమైనవని బట్టబయలు చేసింది.

భారతదేశంలోని చైనీయులు ప్రశాంత సుఖజీవనాన్ని గడుపుతున్నారనడానికి నిదర్శనంగా ఆప్రతిక యిటీవల కొన్ని ఫొటోలను ప్రచురించింది. ఆ ఫొటోలతో పాటు ఈ వ్యాఖ్యానాన్నిచ్చింది.

క్రిందటి సంవత్సరం కమ్యూనిస్టు చైనా భారతదేశాలమధ్య సరిహద్దు సంఘర్షణలు ప్రారంభమైనప్పటి నుంచీ, మనదేశంలోని వారందరికీ భారతదేశంలోవున్న చైనీయుల స్థితిగతులను గురించి ఆందోళన ఎక్కువైంది.

హాంకాంగ్‌లోని కమ్యూనిస్టు పత్రికలు ప్రచురించినవార్తలనుబట్టి భారతదేశంలోని చైనీయులను భారత ప్రభుత్వం నానాబాధలు పెడుతున్నదని భావించాము. భారతదేశానికి వెళ్ళి యిటీవలే హాంకాంగ్‌కు తిరిగి వచ్చిన ఒక పెద్ద మనిషి చెప్పినదానిని బట్టి పరిస్థితి వేరుగా వున్నదని తెలిసింది. భారతదేశంలోని చైనీయులు చట్టబద్ధులుగా వుంటే సుఖజీవనం గడుపవచ్చునాన్నారు. ఈ సందర్భంలో కొన్ని ఫొటోలు ప్రచురిస్తున్నాము."

అంతర్రాష్ట్ర చక్కెర రవాణాపై ప్రభుత్వ నిషేధం

న్యూఢిల్లీ, జూన్ 24

వాక్యూమ్‌పాన్ ఫ్యాక్టరీలలో తయారైన చక్కెర ఒక రాష్ట్రము నుంచి మరో రాష్ట్రానికి రవాణాకావడానికి వీల్లేదనీ భారత ప్రభుత్వము నిషేధించిందనీ, ఈ నిషేధం 1963 జూన్ 22వ తేదీ నుంచి అమలులోకి రాగలదనీ, ఇందు నిమిత్తం భారత ప్రభుత్వ అసాధారణ గెజెట్టులో ఒక ఉత్తరువు జారీ అయిందనీ కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వ శాఖ తాలూకు చక్కెర, వనస్పతి డైరెక్టరు కార్యాలయం ఒక పత్రికా ప్రకటనలో వెల్లడి చేసింది.

సత్వరమే వేజ్ బోర్డు నిర్మాణం

జరుగాలని బిహార్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అభ్యర్థన

పాట్నా, జూన్ 24

రెండవ వేజ్ బోర్డు నిర్మాణంలో ప్రభుత్వం అధికంగా ఆలస్యం చేస్తున్నందుకు బిహారు వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఆందోళనను వ్యక్తం చేసింది. ప్రభుత్వం వేజ్ బోర్డు నిర్మాణానికై చేసిన వాగ్దానాన్ని ఇంకా ఆలస్యము చేయకుండా నెరవేర్చుకోవాలని ఈ సంఘం కోరింది.

బిహారు వర్కింగ్ జర్నలిస్టుల సంఘ వార్షిక సమావేశములో ఆమోదింపబడిన ఇంకొక తీర్మానంలో ప్రెస్ కౌన్సిల్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని కోరబడింది.

కేంద్ర హోం మంత్రి నైనితాల్ ప్రయాణం

న్యూఢిల్లీ, జూన్ 24

కేంద్ర హోం మంత్రి లాల్ బహదూరు శాస్త్రి నేడు నైనితాల్‌కు వెళ్లారు. వీరు అక్కడ నాల్గు రోజులు ఉంటారు. వీరు నైనితాల్‌కు ప్రయాణమయ్యేముందు రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్‌ను కలిశారు. జూన్ 28న హోం మంత్రి ఢిల్లీకి తిరిగిరాగలరు.

పార్లమెంటులోని ఏ పార్టీల్లోనూ చేరదలవను

ఆచార్య కృపలానీ వెల్లడి

అలహాబాదు, జూన్ 24

పార్లమెంటులోని ఏ రాజకీయ పార్టీలోనైనా చేరాలన్న ఉద్దేశ్యం తనకు ప్రస్తుతంలేదనీ, అయితే ప్రజాస్వామిక ప్రతిపక్షాలన్నింటినీ మేళవించడానికై తాను చేస్తున్న ప్రయత్నాలను కొనసాగిస్తాననీ ఆచార్య జె. బి. కృపలానీ నేడిక్కడ చెప్పారు.

ఇక్కడ ఒక పత్రికా విలేఖరుల గోష్ఠిలో అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆచార్య కృపలానీ పైవిధంగా చెప్పారు.

ప్రతిపక్షపార్టీలన్నింటిమధ్య ఐక్యత ఉండాలని తానుసూచించాననీ దాన్ని ఆమోదించడం లేదా సవరించడం అట్టి పార్టీలకే వదలివేయబడిందని ఆయన అన్నారు.

ఏవో కొన్ని నిర్దిష్టమైన సమస్యలపైనే ప్రతిపక్ష పార్టీలు ఏకం కావాలన్న దానికి తాను సుముఖంగాలేనని ఒక కనీస కార్యక్రమం ప్రాతిపదికపై వారంతా ఏకం కావాలని తాను సూచించాననీ ఆయన అన్నారు.

సైద్ధాంతికంగా విభేదాలు ఉండగా ప్రతిపక్ష పార్టీల మధ్య ఐక్యత ఎలా ఏర్పడగలదన్న ప్రశ్నకు ఆచార్య కృపలానీ సమాధానమిస్తూ, సైద్ధాంతిక విభేదం అన్న ప్రసక్తే లేదని అన్నారు.

దేశంలోనూ, అంతర్జాతీయ రంగంలోనూ వారు కొన్ని నిర్దిష్టమైన సమస్యలు ఉన్నాయనీ, వాటిని ఎదుర్కోవలసి ఉందనీ ఆయన చెప్పారు.

భారత భూభాగం నుండి చైనీయులను వెళ్ళగొట్టడం, కొన్ని పరిశ్రమలను జాతీయం చేయడం వంటి సమస్యలు అందులో ఇమిడిఉన్నాయని తెలిపారు.

"సిద్ధాంతాల ప్రసక్తి తలఎత్తదు, సమస్య ఉన్నదల్లా జాతి మనుగడే" అని ఆయన స్పష్టపరిచారు.

వచ్చే నెలభూతలింగం ప్రతినిధివర్గం మాస్కో ప్రయాణం

న్యూఢిల్లీ, జూన్ 24

ఆర్థిక రక్షణ సమన్వయ సంస్థాంగ కార్యదర్శి ఎస్. భూతలింగం నాయకత్వంలో భారత రక్షణ ప్రతినిధివర్గం ఒకటి వచ్చేనెల మాస్కో వెళ్ళి భారతసాయుధ దళాలకు రష్యన్ ఆయుధ సామాగ్రిని సంపాదించే అవకాశాల అన్వేషిస్తుందని తెలియవస్తున్నది.

కాశ్మీర్ నుండి ప్రధాని నెహ్రూ తిరిగి వచ్చిన తర్వాత ఈ ప్రతినిధివర్గాన్ని పంపేవిషయం నికరపరచబడుతుంది.

సోవియట్ యూనియన్ కొన్ని రకాల రక్షణసామాగ్రిని భారతదేశానికి ఈపరకే సరఫరా చేస్తున్నది. భూతలింగం ప్రతినిధివర్గం రష్యా నుండి ఇంకా ఎట్టి సామాగ్రి లభించగలదో పరిశీలిస్తుంది; ముఖ్యంగా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల ఉత్పత్తిశక్తిని పెంచగల సామాగ్రిని సంపాదించేందుకు కృషి చేస్తుంది.

ఈ మధ్య రష్యాప్రభుత్వం భారత ప్రభుత్వానికి ఇట్టి ప్రతినిధివర్గాన్ని పంపినచో భారతదేశానికి అవసరమైన రక్షణసామాగ్రి గూర్చి వివరంగా పరిశీలించడానికి అవకాశ ముంటుందని తెలిపినదట. ఇతే రష్యా ఎట్టి సైనిక సామాగ్రిని సరఫరా చేయగలిగేస్థితిలోఉన్నదో తెలుపలేదట.

భారత పదాతి దళాలకై కొన్ని రకాల ఆధునిక సైనిక సామాగ్రి కావాలి. ఇప్పుడు ఏర్పరచబడుతున్న ఆరుపర్వత సైనిక డివిజన్‌లకై పర్వత ప్రాంతాలకు పనికి వచ్చు సైనిక సామగ్రిని సమకూర్చవలసిన అవసరం కలదు. క్రొత్తగా ఏర్పరచబడనున్న ఆరు ఆర్డినెన్సు ఫ్యాక్టరీలకు యంత్ర పరికరాలు కావాలి. విమాన దళానికై సూపర్ సానికు ఎయిర్ క్రాఫ్టులు అవసరమున్నాయి యునైటెడ్ స్టేట్స్ బ్రిటన్ ఇతర కామన్ వెల్తు దేశాల నుండి భారత పదాతి దళాలకై ఆధునిక ఆయుధ సామగ్రి కొంత ఈపరకే లభించింది. నాసుపాలో బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ యు. ఎస్. ప్రసిడెంట్ కెన్నడీల మధ్య కుదిన అంగీకారాన్నిబట్టి ఆరుపర్వత సైనిక డివిజనులకు ఈ దేశాలే చాలా భాగము ఆయుధ సామగ్రిని సరఫరా చేయాల్సి ఉన్నది. భారత టెక్నీషియనులు రూపొందించిన క్రొత్తరకం ఆటోమేటికు రైఫిల్ ఆర్డినెన్సు ఫ్యాక్టరీలలో పెద్దపెట్టున ఉత్పత్తి చేయబడుతున్నది. ఆటోమేటికు ఆయుధాల ఉత్పత్తికి ఎక్కువ ప్రాధాన్యమివ్వబడుతున్నది. అనతి కాలములోనే మన సైనిక దళాలకు అవసరమైన ఆటోమేటికు ఆయుధాలు స్వదేశములోనే ఉత్పత్తి చేయబడుతాయనిఆశింపవచ్చును.

పాశ్చాత్య దేశాలనుండి లభించని సైనిక సామగ్రి రష్యానుండి సాంధించుకు భూతలింగం ప్రతినిధివర్గము ప్రయత్నిస్తుంది. ఈ ప్రతినిధివర్గము కృషి విజయవంతమైన తర్వాత టి.టి. కృష్ణమాచారి మాస్కో వెళ్ళగలరు.

పన్నులు-నిర్బంధ డిపాజిట్ స్కీముపై ఆందోళనలు కూడవు

హిందూ మహాసభ అధ్యక్షుని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 24

చైనా దురాక్రమణవల్ల ఏర్పడిన నేటి ఆత్యయిక పరిస్థితిలో పన్నులు నిర్బంధ డిపాజిటు స్కీముకు వ్యతిరేకంగా ఆందోళనను ప్రారంభించడము సబబో కాదో ప్రతిపక్షాలు ఒక మారు పునరాలోచించుకోవాలని అఖిల భారత హిందూమహాసభ నాయకుడు ప్రొఫెసరు వి. జి. దేశ్‌పాండే నేడు విజ్ఞప్తి చేశారు.

క్రొత్త పన్నులపై భారతదేశంలో మనము ఉద్యమాన్ని ప్రారంభించినయినైటెడ్ స్టేట్సు తదితర రాజ్యాల సహాయము చేయమని ఏ విధముగా అర్థించగలమని శ్రీ దేశ్‌పాండే ప్రశ్నించారు.

అధిక ధరలు మరియు నిర్బంధ డిపాజిట్ పథకానికి వ్యతిరేకముగా యూనియన్ గౌరవ కార్యదర్శులుగా ఉండేవారని అన్నారు. 1935 లో హైద్రాబాద్ కేంద్ర సహకార సంస్థ ఉపాధ్యక్షుడుగాఉన్న స్వర్గీయ శ్రీ గోవిందరావు నానల్, ప్రస్తుతాధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణ్‌ల సేవల నాయన ప్రస్తుతించారు.

సహకార సంఘాల రిజిస్ట్రార్ శ్రీ ఎం. పి. కరియప్ప కూడా ప్రసంగించారు.

ఈ సందర్భంగా ప్రచురించబడిన సావనీరును శ్రీసి హెచ్. బ్రహ్మప్రకాశ్ విడుదల చేశారు,

హైదరాబాదు కేంద్రసహకార సంస్థ రజతోత్సవాల సందర్భంగా ప్రస్తుత కార్యాలయంగల రెండస్తులభవనానికి హైద్రాబాద్ కోఆపరేటివ్ జూబ్లీభవనాలనీ, ప్రధాన సమావేశమందిరాన్ని మహారాజా కిషన్ ప్రసాద్ హాల్ అనీ లైబ్రరీహాల్‌ను ఫయజ్ నవాజ్ జంగ్ హాల్ అనీ నామకరణం చేశారు.

జపాన్ యు. ఎస్. లకు అధికంగా ఇండియా చక్కెర

వచ్చే ఏటి నుండి ఎగుమతి

న్యూఢిల్లీ, జూన్ 24

వచ్చే సంవత్సరం నుండి భారతదేశం నుండి ఎక్కువ పంచదారను కొనడానికి యునైటెడ్ స్టేట్సు జపాన్ ఆసక్తతను కనబరచాయి.

నేడు పత్రికా ప్రతినిధులకు కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి ఎస్. కె. పాటిల్ ఈ సమాచారాన్ని తెలిపారు.

యునైటెడ్ స్టేట్సు, ఫ్రాన్సు, జపాన్‌ల పర్యటించి శ్రీ పాటిల్ ఆదివారం రాత్రి తిరిగి వచ్చారు.

భారత దేశం జపాన్‌కు అరటిపండ్ల ఎగుమతి చేసి అక్కడి నుండి కొన్ని ఎరువుల దిగుమతి చేసుకోవాలని శ్రీ పాటిల్ అన్నారు.

హైద్రాబాద్ కేంద్ర సహకార సంస్థ రజతోత్సవాలు

హైద్రాబాద్, జూన్ 24

హైద్రాబాద్ కేంద్ర సహకార సంస్థ రజతోత్సవాలు గతరాత్రి భారత జాతీయ సహకార సంస్థ అధ్యక్షుడు శ్రీ మాధవరావు అన్వారీ అధ్యక్షతన జరిగాయి. భారత జాతీయ సహకార సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ చౌధరీ బ్రహ్మప్రకాశ్ [ఎం.పి.] రజతోత్సవాల్ని ప్రారంభించారు.

శ్రీ బ్రహ్మప్రకాశ్ తన ప్రారంభోపన్యాసంలో హైదరాబాద్ యూనియన్ చేస్తున్న సేవను ప్రశంసించారు. మొదట ఈ సంస్థ పూర్వ హైదరాబాద్ రాష్ట్రంలోను తర్వాత ఆంధ్రప్రదేశ్‌లోను తన కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నది. ప్రతిభావంతమైన నాయకత్వంలేనిదే దేశంలో సహకారోద్యమం పటిష్ఠం కాజాలదనీ సాంఘిక ఆర్థిక ప్రజాభ్యుదయ రంగంలో సహకారోద్యమం ప్రధానపాత్ర నిర్వహించాలంటే సమాజ వికాస వ్యవస్థలకు పంచాయతీరాజ్ సంస్థలతో సన్నిహిత సహకారం ఉండాలనీ శ్రీ బ్రహ్మప్రకాశ్ అన్నారు.

తమ అధ్యక్షోపన్యాసంలో శ్రీ మాధవరావు అన్వారీ హైద్రాబాద్ కేంద్ర సహకార సంస్థ చరిత్రను వివరించారు. మొదటి రోజుల్లో అధికారులకు అనధికారులకుమధ్య తేడాఅంటూ ఏమీ ఉండేదికాదనీ ఉన్నతాధికారులే

టిబెట్‌లో భారీగా చైనీస్ బలాల కేంద్రీకరణ

గాంగ్‌టాక్, జూన్ 24

టిబెట్‌లో చైనీస్ సైన్యాలు భారీగా కేంద్రీకరింపబడిననని సిక్కిమ్ మహారాజ్ కుమార్ తెలిపారు.

సిక్కిమ్‌ను ఆనుకొనిఉన్న టిబెట్‌లోని చుంబిలోయలో ఈమధ్య చైనీస్ సైనికుల సంఖ్య పెంచబడినదట. ఇతే ఇచ్చట చైనీస్ సైనికులు అత్యధికంగా కేంద్రీకరింపబడలేదని వీరన్నారు. చైనా సిక్కిమ్‌పై దాడికి దిగుతుందని తాము అనుకోవడంలేదని అట్టి పరిస్థితే ఉత్పన్నమవుతే అది ప్రపంచ యుద్ధానికి దారితీయగలదని సిక్కిం మహారాజ్ కుమార్ అన్నారు.

సిక్కిం రక్షణకు భారతదేశం బాధ్యత వహిస్తున్నది. ఈ హిమాలయ రాజ్యంపై చైనా దాడిజరిపిన భారతదేశ సహాయానికి యునైటెడ్ స్టేట్సు బ్రిటన్‌లు నిస్సంశయంగా రాగలవని వీరన్నారు.

డెమోక్రాటిక్ విద్యార్థి యూనియన్ ఏర్పాటు

హైదరాబాదు సమాజవాది యువక సభ కన్వీనర్ మజహర్ సోహిల్ ఒక ప్రకటన ద్వారా డెమోక్రాటిక్ విద్యార్థి యూనియన్ పేరుతో ఒక క్రొత్త యూనియన్ ఏర్పాటు కానున్నట్లు తెలియజేస్తున్నారు. గోషామహాల్‌లోని సమాజవాది యువజన కార్యాలయంలో జూన్ 20వ తేదీ ఉదయం 10 గంటలకు సమావేశం ఏర్పాటైంది. కాలేజీలు, పాఠశాలల విద్యార్థులంతా హాజరు కావాలని విజ్ఞప్తిచేయబడింది.

వ్యవసాయ పునరార్థిక సహాయ సంస్థ

జూలై 1వ తేదీన కేంద్ర ఆర్థిక మంత్రిచే ప్రారంభోత్సవం

బొంబాయి, జూన్ 24

వ్యవసాయాభివృద్ధి నిమిత్తం మధ్యకాలిక, దీర్ఘకాలిక ఋణాలు ఇచ్చే నిమిత్తం ఇటీవల భారత ప్రభుత్వం నెలకొల్పిన వ్యవసాయ పునరార్థిక సహాయ సంస్థకు బొంబాయిలో జూలై 1వ తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ లాంఛన పూర్వకంగా ప్రారంభోత్సవం జరుపుతారు. బొంబాయిలో ఇండియా రిజర్వు బ్యాంకు భవనంలో జరిగే ఈ ప్రారంభోత్సవానికి ఇతరులతోపాటు మహారాష్ట్ర ప్రభుత్వ మంత్రులు, రిజర్వు బ్యాంకు గవర్నరు హాజరవుతారు.

ఇది చట్టరీత్యా ఏర్పడిన సంస్థ. ఈ సంస్థ ముఖ్యంగా కేంద్ర భూమి తనఖాబ్యాంకులు లేదా కేంద్రసహకార బ్యాంకులద్వారా సంతృప్తికరమైన మేరకు ఆర్థిక సహాయం అందచేయడానికి వీలుపడని పెద్దతరహా వ్యవసాయాభివృద్ధి ప్రాజెక్టులకు పునరార్థిక సహాయం అందచేస్తుంది సమగ్రమైన, బాగా లాభసాటిగా ఉండే పథకాల విషయం మాత్రమే ఈ సంస్థ పరిశీలిస్తుంది. నీటి పారుదల సౌకర్యాలను పూర్తిగా వినియోగించేందుకుగాను భూములను సాగు క్రిందకు తీసుకొనిరావడానికీ, భూములు చదునుచేసి వ్యవసాయ యోగ్యం చేయడానికీ ఉద్దేశించిన పథకాలు, పోకలు, కొబ్బరి, జీడి, మామిడి వెలక్కాయలు టి పండించడానికీ, ద్రాక్ష, కాఫీ, తేయాకు తోటలు పెంచడానికీ ఉద్దేశించిన పథకాలు, యంత్రాల సహాయంతో వ్యవసాయాభివృద్ధి సాధించడానికి ఉద్దేశించిన పథకాలు, పశుపోషణ, పాడిపరిశ్రమ, మత్స్యపరిశ్రమ కోళ్ళ పెంపకంవంటి వాటిని అభివృద్ధి చెయ్యడానికి ఉద్దేశించిన పథకాలకు ఈ సంస్థ ద్వారా ఆర్థిక సహాయం అందచేయబడుతుంది.

ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో జవుళి మిల్లుల పాత్ర

న్యూఢిల్లీ, జూన్ 24

ఒక వంక వస్త్రాల ఎగుమతులకు మరొక వంక దేశములో మార్కెటుకు ఏ విధమైన ఆటంకం కలుగనీయకుండా రక్షణశాఖ అవసరాలకు అనుగుణముగా నూలు, ఉన్ని వస్త్రాలు ఉత్పత్తి చేసి సకాలములో రక్షణశాఖకు అందచేయడంలో జవుళి పరిశ్రమ ప్రముఖపాత్ర వహించిందని జవుళి మిల్లుల కమిషనరు శ్రీ ఆర్. దొరైస్వామి తెలిపారు.

ఆకాశవాణి బొంబాయి కేంద్రం నుంచి ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో జవుళి మిల్లుల పాత్రఅనే విషయంపై ఈ మధ్య ప్రసారమైన ఇంటర్వ్యూలో వీరు పైవిధంగా తెలిపారు.

మొదట్లో ఈ పరిశ్రమ ముఖ్యంగా ముడిసరుకు సంపాదించడములో ఎదుర్కొవలసి వచ్చిన కొన్ని ఇబ్బందులను గురించి ప్రస్తానిస్తూ శ్రీ దొరైస్వామి ఈ సమయములో జవుళి పరిశ్రమ స్వచ్ఛందకృషి జరిగిందనీ, ప్రభుత్వము తీసుకొన్న వివిధచర్యలలో స్వచ్ఛంద పద్ధతిపై సహకరించిందనీ అన్నారు.

ఈ ఇంటర్వ్యూలో ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ శ్రీ దొరైస్వామి సైన్యం నిమిత్తము జరిపిన ఉత్పత్తి మూలముగా ఎగుమతుల స్థాయి పడిపోకుండా చూడడం జరిగిందనీ రక్షణ శాఖజరిపిన కొనుగోళ్ళు మూలముగా దేశంలో మార్కెటులో వస్త్రాల కొరత ఏర్పడడంగానీ, ధరలు పెరగడముగానీ జరగలేదనీ అన్నారు. చలికాలం రావడానికిముందే మార్కెటులో ఉన్నివస్త్రం కావలసినంతగా లభించేలా చెయ్యడానికిగాను ప్రభుత్వము ఇప్పటికే ఈ పరిశ్రమకు ముడిసరుకు ఇతోధికంగా అందచెయ్యడానికి వివిధ చర్యలు తీసుకొన్నదనీ, రక్షణ శాఖ ప్రస్తుత అవసరాలను, భవిష్యదవసరాలనూ తీర్చడానికి చాలినమేరకు ఆధునిక యంత్రసామగ్రులు ఈ పరిశ్రమలో అందుబాటులో ఉన్నాయనీ ఆయన వివరించారు. ఈ పరిశ్రమకు ఇంకా ఆధునిక యంత్రాలను సమకూర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని కూడా ఆయన తెలియచేశారు.

వజ్రాలు దొంగచాటుగా చేరవేసినందుకు శిక్ష

బొంబాయి, జూన్ 24

రు. 858996 విలువచేసే వజ్రాలను భారతదేశానికి దొంగచాటుగా చేరవేయ ప్రయత్నించినందుకు బ్రిటిష్ ఫోటో గ్రాఫరు జారేకెన్నర్ ఫిలిప్స్‌కు బొంబాయి చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ ఎం. నసరుల్లా రెండు సంవత్సరాల కఠినశిక్షను విధించారు.

పశ్చిమ ఆహార మండల ధాన్యపు అవసరాలు, రవాణా సమస్యలు

భోపాల్, జూన్ 24

ఆహార ధాన్యాల రవాణా మరియు ఇతర సంబంధ అంశాల పరిశీలనకు మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్ ఆహార మంత్రులు, వాణిజ్యప్రతినిధులు పశ్చిమ మండల రైల్వే అధికారుల రెండురోజుల సమావేశము ఇచ్చట ప్రారంభమైంది.

మధ్యప్రదేశ్ ఆహార మంత్రి మిశ్రా ప్రసాద్‌దూబే తమ ప్రారంభ ప్రసంగంలో ఈమండల ఆహారపరిస్థితిని పరిశీలించారు గత సంవత్సరము పప్పులు సరిగా కురవనందున తమ రాష్ట్రంలో బియ్యంఉత్పత్తి 960వేల టన్నులకు తగ్గిందన్నారు.

పశ్చిమ ఆహారమండలములో మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర ఉన్నాయి. ఈ మండలంలో బియ్యపు ఉత్పత్తియందు ఏర్పడిన మొత్తము కొరత 14లక్షల టన్నులు. కేంద్రము ఈ మూడు రాష్ట్రాల ఆహారధాన్యాల అవసరాల పూర్తికి బియ్యాన్ని అలాట్ చేసింది. మధ్యప్రదేశ్‌లో నేకరించిన 30వేల టన్నుల బియ్యం ఈ రాష్ట్రపు కొరతను అదుకోవడానికై నిలువలో ఉంచింది.

మలేసియాపై తుది సంప్రదింపులకు అడ్డంకి

లండన్‌కు టుంక్ అబ్దుల్ రహమాన్ ప్రయాణం వాయిదా

కౌలాలంపూర్, జూన్ 24

జూన్ 27వ తేదీన లండన్‌లో నికరపరచవలసిన మలేసియా ప్రాజెక్టు ఏవో కొన్ని అడ్డంకులు వచ్చాయని భావించబడుతున్నది.

మలయా ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్ తమ లండన్ ప్రయాణాన్ని వాయిదా వేసుకొని మంత్రిమండలి సభ్యులతో కూడుకున్న ఉన్నతాధికార ప్రతినిధి వర్గాన్ని లండన్ పంపుతున్నారు. మలేసియాపై ఒప్పందానికి మార్గం ఏర్పడినచో టుంకు అబ్దుల్ రహమాన్ ఆ తర్వాత లండన్ వెళ్ళగలరు. ప్రస్తుతం బ్రిటిష్ రక్షణలో ఉన్న సింగపూర్, నూతన సంపద విశేషంగాకల బ్రూనేపాలకులు అనుసరిస్తున్న వైఖరి మలేసియా నిర్మాణానికి అవరోధంగా ఉన్నది. ఈ రెండు ప్రాంతాలు బ్రిటిష్ వలసలైన సారవాక్ ఉత్తర బోర్నియోతో మలయాతో ఫెడరేషన్‌గా రూపొందవలసి ఉన్నది. సింగపూర్ బూనేలు చేరినా చేరక పోయినా ఆగస్టు 31వ తేదీన మలేసియాకు ప్రారంభోత్సవం జరిగి తీరుతుందని టుంకు అబ్దుల్ రహమాన్ ప్రకటించారు. సారవాక్ ఉత్తర బోర్నియోలు ఈ ఫెడరేషన్‌లో చేరడానికి ఎట్టి అభ్యంతరం లేదు.

చైనా విధానానికి ఉత్తరకొరియా మద్దతు

పెకింగ్, జూన్ 24

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో కొత్తతరహా రివిజనిజాన్ని నిరసిస్తూ మానవజాతి భవిష్యత్తుపట్ల ప్రధాన పరిణామాల సాధనకు ఆ రివిజనిజంపై సమరం అవసరమని నిన్న చైనా, ఉత్తరకొరియాలు ఒక సంయుక్త ప్రకటన చేశాయి.

సోషలిస్టు దేశాల విదేశాంగ విధానాన్ని శాంతియుత సహజీవన విధానానికి పరిమితం చేస్తూ ఏకపక్షనిర్ణయము తీసుకోడం అనుమతింపబడరాదని కూడా ఉభయ ప్రభుత్వాలూ కలిసి ప్రకటించాయి.

ఈ ప్రకటన మొత్తం 12 పేజీలుంది. చైనా అధ్యక్షుడు లీషావ్ చీ, ఉత్తరకొరియా అధ్యక్షుడు లోయ్ యాంగ్‌కున్‌లు ఈ ప్రకటనపై సంతకాలు చేశారు. ఉత్తరకొరియా అధ్యక్షుడు 18 దినాల చైనాపర్యటన అనంతరం నిన్ననే వెళ్ళిపోయాడు.

జూలై మొదటి వారంలో మాస్కోలో జరిగే చర్చలందు ఉత్తరకొరియా చైనా విధానాన్ని సమర్థిస్తుందని ఈ ప్రకటనలో తెలుపబడింది

సర్వే ఆఫ్ ఇండియా

ముగ్గురు మోటార్ డ్రైవర్లు కావలెను. నిమ్న జాతులకు 2 పదవులు కొండ తరగతులకు 1 రిజర్వు చేయబడినవి. వయస్సు: నియామకపు తేదికి 18 నుండి 30 సం. లోపు వయస్సు వుండవలెను. కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వములలో తీసివేయబడిన ఉద్యోగులకు మరియు ప్రవేశార్హతను బట్టి కాందిశీకులకు సడలింపుగలదు. విద్యాయోగ్యతలు:- కొండలలోను-క్రాస్ కంట్రీ డ్రైవింగ్‌లో భారీ మరియు తేలిక వాహనములకు డ్రైవింగ్ లైసెన్సుపొంది యుండవలెను.

భాగములు, లూబ్రికేషన్ మొదలగు ప్రాథమికంగా గల జ్ఞానం, వార నిర్వహణకు ముఖ్యభాగములు, సాధారణ పద్ధతి పనిలో బాగా తెలిసివుండవలెను. రహదారి గుర్తులు, రహదారి నిబంధనలు గుర్తుంచుకోగలిగి వుండవలెను. స్వల్పమైన రిపేర్లు, తమ వాహనముల సవిన పద్ధతిలో పుచ్చుకొనుట డ్యూటీ స్లిప్ మొదలగు వాటిని నిర్వహించగలిగి యుండవలెను. 8వ తరగతి ప్యాసయి, వర్క్‌షాపు/ గ్యారేజీలో 1 సంవత్సరం అనుభవం గలిగిన వారికి ప్రాధాన్యత గలదు. హైదరాబాద్ లేక ఇండియన్ యూనియన్‌లో ఎచ్చుపైన లేక అవసరమయ్యే యెడల మోటార్ లైజ్జు యూనిట్లలో పని చేయవలసి వుండును. ప్రథమంలో తాత్కాలిక సర్వీసు అయితే కొనసాగించబడవచ్చును. వేతనం: రు. 110-3-131-4-139 మరియు మామూలు అలవెన్సులు. దరఖాస్తులు: డైరెక్టర్ ట్రయినింగ్ డైరెక్టరేట్ సర్వే ఆఫ్ ఇండియా పోస్టు బాక్స్ నెం. 124. హైద్రాబాద్ (ఆం.ప్ర)కు 15-7-68 వరకు అందజేయవలెను.

ఇంటర్వ్యూకు హాజరయిన వారు రైల్వే నగదు రసీదు / చేసిన బస్సు ప్రయాణపు టికెట్లు చూపించేయెడల అట్టి వారికి నిబంధనల ప్రకారం 8వ తరగతి సింగిల్ రైలుఛార్జి (ప్యాసింజర్) లేక బస్ ఛార్జీ చెల్లించబడును. ప్రథమంగానియమించునపుడు ప్రయాణపు అలవెన్సులేదు.

DA-XVII (176)/68

తగ్గింపు రేట్లపై

నటరాజ్

(సికింద్రాబాద్) నందు

జూన్ 25, 26, 27

ప్రతిరోజు సా॥ 2-30 కు

ప్రత్యేక మ్యాట్నీ:

పక్షిరాజా వారి;

బీదల పాట్లు

(తెలుగు)

తా: లలిత, పద్మిని, రాగిణి, నాగయ్య.

13 వ వారం!

లలితా శివజ్యోతి ఫిలిమ్స్ వారి:

లవకుశ

(ఈస్టుమన్ కలర్)

బసంత్	నటరాజ్
హైదరాబాద్	సికింద్రాబాద్
2-00, 6-00 9-45	6-00, 9-45

—ఫ్రమియా రిలీజ్.

శోభకృత్ సం॥ ఆషాఢ మాస తిథి ఉ 10-42 ఆ॥ప॥ వ 8-8 రా॥ క 3-33 మొ: 5-13 వరకు (శాలివాహన శకము: 4-4-1885) 25-6-1968 మంగళ వారము

"ప్రకృతికిని గుణములం గొని యకలంకుండైన యంతరాత్ముని వేవేల్వికృతులఁబొందించుట వాయక కలుగుంద త్స్వభావ మదియరయంగన్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

25 జూన్ 1968

మంగళ వారము

చైనా కమ్యూనిస్టుల దుర్మార్గాలు

—(o)—

చైనా కమ్యూనిస్టుల దురాక్రమణలకు నిదర్శనముగా రోజుకొక దురాక్రమణ సంఘటన మన ఉత్తర సరిహద్దుల మీద సంభవించుచున్నది; మన సరిహద్దుల అతిక్రమణ పొరపాటున జరుగుటలేదు. ఉద్దేశ పూర్వకముగా మన భూభాగములోనికి చైనా కమ్యూనిస్టు మూకలు చొచ్చుకొని వస్తున్నవి. ఇటీవలి దురాక్రమణ ఒకటి రెండు రోజుల క్రిందటి పత్రికలలో ప్రకటితమైనది; భారత భూభాగములోనికి దక్షిణముగా చాల దూరము చొచ్చుకొని వచ్చి లఢక్‌లోని దౌలత్‌బేగ్ ఓల్డి అనే చోటుకు దగ్గరగా, చైనా కమ్యూనిస్టు మూకలు ఒక సైనిక కేంద్రమును స్థాపించినట్లు భారత ప్రభుత్వము వెల్లడించినది. ఈ సైనిక కేంద్రము స్థాపనను ఖండించుచు కమ్యూనిస్టు చైనా ప్రభుత్వానికి భారత ప్రభుత్వము పంపిన ఆక్షేపణ పత్రములో తీవ్రమైన నిరసన తెలుపబడినది. జూన్ మొదటి వారములో లఢక్‌లోని స్పాంగర్ సరస్సు ప్రాంతము నందు రెజాంగ్‌లా అనుచోట రెండు నూర్ల చైనా సైనికులు జరిపిన కవ్వింపు ప్రదర్శనలను ఖండించుచు భారత ప్రభుత్వము పంపిన ఆక్షేపణ పత్రానికి యింకను సమాధానము రానే లేదు; అప్పుడే లఢక్‌లోని దౌలత్ బేగ్ ఓల్డి ప్రాంతమున మరొక కొత్త దురాక్రమణ జరుపబడినది. భారత భూభాగములో కారాకోరమ్ కనుమ వరకు గల సాంప్రదాయిక మార్గము మీద దౌలత్‌బేగ్ ఓల్డి సమీపాన దురాక్రమణ జరిపి కొత్త సైనికకేంద్రాన్ని చైనా స్థాపించి ది.

ప్రస్తుతము దురాక్రమణ జరిపి సైనిక కేంద్రమును స్థాపించిన ప్రాంతమునుగాని, కారాకోరమ్ కనుమ వరకు గల సాంప్రదాయిక భారత బిడారు మార్గాన్ని గాని యింతవరకు పెద్ద యెత్తున యుద్ధము జరిగిన కాలములోగూడ, తనదని చైనా అన లేదు. తాను స్వయముగా యిది తన ప్రాంతమని చూపుచు 1960 లో ప్రకటించిన భౌగోళిక పటాలలో (మ్యాపులు)గాని లేక మొన్నటివరకు తాను పట్టుకొని వ్రేళ్లాడిన 1959 "స్వాధీన రేఖ"కు ఉత్తరానగాని యిపుడు సైనిక కేంద్రము స్థాపించిన ప్రదేశము కనుపించదు; ఇంతవరకు యెన్నడును తనదని వాదించని ప్రదేశములో కమ్యూనిస్టు చైనా యీ సైనిక కేంద్రాన్ని నెలకొల్పిన దన్న మాట. కమ్యూనిస్టుచైనా సరిహద్దు రేఖలు తిరిగి ముందుకు సాగుట ప్రారంభమైనదనుటలో యెంతమాత్రమును సందేహము లేదు. ఈ సరిహద్దు రేఖలతో పాటే కమ్యూనిస్టుచైనా సైనిక మూకలు గూడా ముందుకు చొచ్చుకొనిరాగలవు. ఇది మనకు పాత అనుభవము; యీ అనుభవాన్ని విస్మరించుట మిక్కిలి ప్రమాదకరము. భారత ప్రభుత్వము కమ్యూనిస్టు చైనాకు పంపిన ఆక్షేపణ పత్రములో వివరించినట్లు గడచిన నవంబరులో పెద్దయెత్తున జరిగిన దురాక్రమణ తరువాత సంభవించిన సరిహద్దు సంఘటనలలో యీసైనిక కేంద్రము స్థాపన చాల తీవ్రమైన విషయము.

చైనా కమ్యూనిస్టు నియంతల యుద్ధోన్మాదము తిరిగి వెర్రితలలు వేయుచున్నదని చెప్పవచ్చును. జూన్ మొదటి వారములో స్పాంగుర్ సరస్సు ప్రాంతమునందు జరిపిన కవ్వింపు ప్రదర్శనలు, తరువాత యిటీవలనే దౌలత్‌బేగ్ ఓల్డి సమీపాన సైనిక కేంద్రము స్థాపన చైనా తాను స్వయముగా ప్రకటించిన యుద్ధ విరమణను భగ్నము చేయుట తప్ప మరొకటి కాదు. ఇట్టి కవ్వింపు చర్యలను, దురాక్రమణలను జరుపుట ద్వారా తాము సూత్రప్రాయముగా అంగీకరించిన కొలంబో ప్రతిపాదనలను గూడ చైనా కమ్యూనిస్టులు వ్యతిరేకించుచున్నారు. ఒక వైపున తమ "సోదర" పార్టీ సభ్యులు, గురువులు మన సరిహద్దులో యుద్ధ సన్నాహాలు జరిపి మనలను కవ్వించుచుండగా మరొకవైపున రతకామరేడులు దేశ ప్రజల రక్షణ కార్యక్రమాలను విచ్ఛిన్నము చేయడానికి ప్రయత్నాలు చేయుచున్నారు; పంచమాంగ దళాల చర్యలు మరొక విధముగ ఉండజాలవని అర్థమగుచున్నది. కమ్యూనిస్టులతో పాటు యితర ప్రతిపక్షాలకు సైతము యీక్లిష్ట పరిస్థితులలో ఉద్యమాల మీద మోజు కలుగుట విచారకరము. రక్షణ కార్యక్రమాలను ఛిన్నాభిన్నము చేసే యెట్టి చర్యలనైనా ప్రభుత్వము సహించదని గట్టిగా విశ్వసించవచ్చును. కమ్యూనిస్టుచైనా దురాక్రమణ చర్యలను నిరోధించి యెదుర్కొనడానికి ప్రభుత్వము తక్షణమే సమర్థవంతమైన చర్యలను తీసుకొనగలదని విశ్వసించుచున్నాము.

—

చెన్నూర్ అలజడుల అణచివేతకు ఐ.జి.పి. కి విజ్ఞప్తి

హైదరాబాదు, జూన్ 24

చెన్నూర్‌లో అదపాదడపా జరుగుతున్న దొంగతనాలను, ప్రజలు చెందుతున్న ఆందోళనలను శాసన సభ్యుడు శ్రీ రాజమల్లు చెన్నూరు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. రామన్న మార్కెటింగ్ కమిటీ ప్రెసిడెంట్ విశ్వనాథరావు సోరే, శ్రీ బి. వెంకటయ్య పోలీసు ఇన్స్‌పెక్టరు జనరల్ దృష్టికి తీసుక వచ్చారు.

ఇట్టి సంఘ వ్యతిరేక శక్తులను అణచివేయడానికై తగుచర్యలుగయికొంటానని ఆ ఐ. జి. పి. వాగ్దానము చేసినందుకు శ్రీ రాజమల్లు కృతజ్ఞతలు తెలిపారు.

ఆదిలాబాద్ పోలీసు సూపరింటెండెంట్ చిన్నూరుకు వెళ్ళి అక్కడ శాంతి భద్రతలను నెలకొల్పవలసిందిగా ఐ. జి. పి. ఉత్తర్వులు జారీచేశారు.

స్నేహవాతావరణం కల్పించి వచ్చాను

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణకు ఢిల్లీలో ఘనస్వాగతం

న్యూఢిల్లీ, జూన్ 24

రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణ తన అమెరికా, బ్రిటన్‌ల పర్యటన విజయవంతంగా ముగించుకొని నేడు రాజధానికి వచ్చారు. పాలం విమానాశ్రయంలో విలేఖరులతో ముచ్చటిస్తూ రాష్ట్రపతి ఉభయ దేశాలలోనూ సుహృద్భావ స్నేహ వాతావరణాన్ని సృష్టించడమే తన ప్రధాన లక్ష్యమనీ సాయశక్తులా ఆ పనిచేశాననీ అన్నారు.

భారతదేశపు సాధారణ విధానాలను గురించి, వ్యక్తిగత స్వేచ్ఛ, సాంఘికన్యాయం, సంక్షేమ కృషి, సైనిక కూటములో చేరకుండా తటస్థనీతిని పాటించడం మున్నగు వ్యవహారాలన్నీ ఉభయ దేశాల్లోని నాయకులకు తెలియబరచానని రాష్ట్రపతి అన్నారు. దేశాన్ని సంఘటిత పరచి నవినధోరణిపై నిలుపడానికి ప్రధాని శ్రీ నెహ్రూ కావిస్తున్న కృషినికూడా తాను వారికి తెలియజెప్పినట్లు డా॥ రాధాకృష్ణ అన్నారు.

ఉపరాష్ట్రపతి డా॥ జాకిర్ హుస్సేన్, కేంద్ర మంత్రిమండలి సభ్యులు శ్రీ యశ్వంత్ రావ్ చవాన్, శ్రీ దేశాయి, జగ్‌జీవనరాం, లాల్ బహద్దర్ శాస్త్రి, టి. టి. కృష్ణమాచారి, గుల్జారీలాల్ నందా, అనేక అధికార అనధికార ముఖ్యులు, రాజనీతివేత్తలు, రాయబార కార్యాలయ సిబ్బంది విమానాశ్రయానికి వచ్చి రాష్ట్రపతికి ఘనస్వాగత మిచ్చారు.

ప్రధాని శ్రీ నెహ్రూ కాశ్మీర్‌లో విశ్రాంతి తీసుకుంటూ నగరంలో లేనందున రాలేదు.

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ ఈ ఉదయం 8 గంటలకు లండన్ నుండి బొంబాయి చేరారు, బొంబాయిలో శాంతాక్రజ్ విమానాశ్రయ మందు గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్ సివిల్ మిలిటరీ అధికారులు స్వాగతమిచ్చారు.

రాష్ట్రపతి ఉదయం ఏడు గంటలకే ఇండియన్ ఏర్‌ఫోర్స్ విమానములో ఢిల్లీకి బయలుదేరారు. రెండు గంటల పాటు రాష్ట్రపతి బొంబాయి విమానాశ్రయంలో విశ్రాంతితీసుకున్నారు.

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ, ఢిల్లీ రేస్ కోర్సులో ఉపరాష్ట్రపతి డా॥ జాకిర్ హుస్సేన్, ఢిల్లీ మేయర్ నూరుద్దీన్ అహ్మద్, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య పుష్పమాలలు వేసి స్వాగతం చెప్పారు. ఆయన ప్రయాణంచేసిన విమానం దిగినవెంటనే గౌరవ సూచకంగా 31 శతఘ్నులు ప్రేల్చబడ్డాయి. పిమ్మట గౌరవవందనం సమర్పించబడి జాతీయగీతం ఆలపించ బడింది.

విమానం నుండి రాష్ట్రపతి దిగిన వెంటనే అమెరికా రాయబారి జాన్ కెనెత్ గాల్‌బ్రెత్, బ్రిటిష్ తాత్కాలిక హైకమీషనర్ ఎం. ఇ. అలెన్‌లు కరచాలనం చేశారు.

అమెరికా బ్రిటన్లలో ఆయా దేశాల అంతరంగిక క్లిష్టతలు కొన్ని అక్కడి ప్రభుత్వాలు ఎదుర్కొనవలసివచ్చినప్పటికీ తన కార్యక్రమం మాత్రం నిరాఘాటంగా నిర్వహించబడినట్లు రాష్ట్రపతి పేర్కొన్నారు.

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ అమెరికాలో పర్యటిస్తున్న సమయంలో నీగ్రో ఉద్యమానికి చెందిన అలబామా యూనివర్సిటీ వ్యవహారం, బ్రిటన్‌లో పర్యటిస్తున్నసమయంలో మాజీ యుద్ధ మంత్రి ప్రొఫూమో వ్రణయోదంతం జరిగిన విషయం పాఠకులెరిగినదే.

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ తాను ఉభయ దేశాల్లో భారతదేశ సాధారణ విధానాలను సుస్పష్టపరిచానని తెలిపారు. అంతర్జాతీయరంగంలో శాంతికి ప్రయత్నించడం, అణ్వస్త్ర నిషేధానికి తోడ్పాటు నీయడం మన విధానాలు. ఇందుకు ఆశను కోల్పోవడంగాని ఓర్మిని వదులుకోడంగాని ఉండదు శాంతి స్థాపించబడాలంటే సాధ్యమైనంత త్వరలో వలసరాజ్య విధానం అంతరించాలి. రంగుజాతుల విచక్షణ నశించాలి. ఆర్థిక దైన్యంపాలై కృంగిపోయి ఇప్పుడిప్పుడే అభివృద్ధిపథంలో అడుగుపెడ్తున్న దేశాలకు స్వయంసమృద్ధత సాధనకై చేయూతనివ్వాలి అని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ పేర్కొన్నారు. ఆర్థిక సహాయం, సైనిక సహాయం మున్నగు అంశాలు నాకు సంబంధించినవి కావు. సుహృద్భావం, స్నేహవాతావరణం సృష్టించడమే నాలక్ష్యం. సాధ్యమైనంతవరకూ నా కృషి నేను చేశాను-అని డా॥ రాధాకృష్ణ అన్నారు.

రాష్ట్రపతి అమెరికా, బ్రిటన్లలో మూడు వారాలపాటు పర్యటించి వచ్చారు.

రాష్ట్రపతి రామేశ్వర యాత్ర రద్దు

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ మరో రెండుదినాల్లో దక్షిణ భారత పర్యటనకువెళ్ళి మధుర, రామేశ్వరం దర్శించాల్సి ఉంది. కాని వైద్య నిపుణుల సలహాపై ఇప్పుడా కార్యక్రమాన్ని రాష్ట్రపతిరద్దుపరచుకున్నారు. రాష్ట్రపతిగొంతుబొంగురుపోయింది. స్వల్పంగా జ్వరంవస్తున్నది. లేకుంటే ఆయన జూన్ 27న మధురైదాసుమీదుగా మధుర వెళ్ళి దేవాలయంలో కుంభాభిషేకోత్సవానికి హాజరయ్యేవారు.

—

ఇందల్‌వాయి దగ్గర దారి దోపిడి

(గోలకొండ పత్రిక ప్రత్యేక విలేఖరి)

నిజామాబాద్, జూన్ 24

ఈ నెల 17 వ తేదీన ఇందల్‌వాయి రైల్వే స్టేషన్ సమీపమున సైకిళ్ళపైన వెళ్ళుచున్న ముగ్గురిపైన హఠాత్తుగా ఆరుగురు దొంగలు దాడి జరిపి, దాదాపు వెయ్యి రూపాయల కొత్త బట్టలు 20 రూపాయలు నగదు దొంగలించి పారిపోయినట్లు తెల్సినది. డిచ్‌పల్లి పోలీసు స్టేషన్‌కు ఈ వర్తమానం అందించబడినదని కూడ తెలియవచ్చింది. నిజామాబాద్ జిల్లాలో గత మూడు నెలల్లో అక్కడక్కడ ఇటువంటి సంఘటనలు జరిగినవి ప్రజలు ప్రయాణించుటకు చాల భయ ఆందోళన చెందుతున్నారు.

పోలీసు అధికారులు దర్యాప్తు సాగిస్తున్నట్లు తెల్సినది.

—

నల్లగొండలో రక్షణనిధికి భూరి విరాళాలు

నల్లగొండ, జూన్ 24

ఈ క్రింది వ్యక్తులు ఒక్కొక్కరు జాతీయ రక్షణనిధికి వెయ్యిరూపాయలకు పైగా విరాళమిచ్చారు.

శ్రీయుతులు: రావి లక్ష్మీకాంత రెడ్డి (బొల్లపల్లి) 8016; బి. వీరారెడ్డి (ముస్తాలపాడు 1,000; ఎస్. వి. రామకృష్ణారెడ్డి నడిగూడెం) 1,000; టి. దశరథరెడ్డి (చెరుకుపల్లి) 1,116; టి. వాసుదేవరావు (గానుబోయిని పల్లి) 1,121; అచ్యుతరావు (బోడుపల్లి) 1016; రాజాసాహెబు (నడిగూడెం) 1,000; ఎస్. యాదగిరిరావు (శివన్నగూడెం) 1,016; పోతెపల్లి అల్వాల్ రెడ్డి 1,0001; క్రాంతి కుకూర్ పాండే (నల్లగొండ) 2,000.

—

నిమ్మగడ్డి నూనె సేకరణ

న్యూఢిల్లీ, జూన్ 24

నిమ్మగడ్డి నూనెపరిశ్రమకుసహాయపడే నిమిత్తం ప్రభుత్వ వాణిజ్య సంస్థ రంగంలోకి వెంటనే ప్రవేశిస్తున్నదని ప్రభుత్వ వాణిజ్య సంస్థనేడొక పత్రికా ప్రకటనలో తెలియచేసింది. ఆ ప్రకటనలో ఇంకా యిలావుంది: "ఈ సందర్భములో వెల్లెచెర్రి, కాలికట్, అల్వాయి కొచ్చిన్, అల్లెప్పీలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఉత్పత్తిదార్లు, సేకరణ దారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు, వుండవలసిన పాళ్ళుగల నిమ్మగడ్డి నూనెను విక్రయించవచ్చును. మాటికి 75 వంతులు నిమ్మపాలుగల నిమ్మగడ్డి నూనె కిలోగ్రాము రూ. 13.75లకు ఈ సంస్థ ఖరీదు చేస్తుంది. ప్రస్తుత ధర రూ. 12 లోపు వున్నది. నిమ్మగడ్డి ముఖ్యంగా కేరళలో పెరుగుతుంది. బ్రిటను, అమెరికా, పశ్చిమజర్మనీ, స్విట్జెర్లాండు, జపాను, ఇటలీలకు పటా భారతదేశం నుంచి 2 కోట్ల రూపాయల విలువగల నిమ్మగడ్డి నూనెగుమతి అవుతున్నది. కృత్రిమంగా విటమిన్ "ఏ" తయారీలోనూ, సబ్బుపరిశ్రమలో వుపయోగపడే సువాసన ద్రవ్యాల తయారికి ఈనూనె వాడుక చేస్తారు.

.....

అధికధరలు, పన్నులకు వ్యతిరేకంగా జనసంఘ ఉద్యమం

కలకత్తా, జూన్ 24

జులై మొదటి తేదీ నుండి అధిక ధరలు, పన్నులు, నిర్బంధ డిపాజిటు స్కీముకు వ్యతిరేకంగా జనసంఘము దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభించగలదని పార్లమెంటులోని జనసంఘ గ్రూపు నాయకుడు ఎ. బి. వాజ్‌పాయ్ తెలిపారు. ఈ ఉద్యమం పర్యటనలు బహిరంగ సభల రూపంలో కొనసాగుతుంది.

కోతులకు "భాష" ఉన్నదా?

న్యూఢిల్లీ, జూన్ 24

అవసరాలన్నిటిలో మానవుడొక్కడే మాట్లాడగలడని మన మనుకుంటాము. కాని యిది నిజమా?

మాస్కో శాస్త్రవేత్త ఆచార్య ఎన్. జింకిన్ సాగించిన పరిశోధనలు కోతులకు "భాష" ఉన్నదనే సిద్ధాంతాన్ని బలపరుస్తున్నాయి.

కోతుల అరపులు సంకేత ధ్వనులనీ, అవి తమలో తాము అందజేసుకునే సమాచారానికి సంకేతాలనీ, సైబర్ నేటిక్ పద్ధతుల ద్వారా వాటిని విశదీకరించవచ్చుననీ ఆచార్య జింకిన్ అభిప్రాయం.

కోతులు క్లిష్టమైన ప్రత్యేకమైన ధ్వనులచేస్తాయి. వాటిలో కొన్ని మనకు వినబడవు కూడాను.

మేండ్రిల్స్ అన్న విపూర్తిగా అభివృద్ధిచెందిన జాతి వానరాలు కావు. ఒక మెట్టు దిగువజాతికి చెందినవని. వాటి సంకేతధ్వనులను పరిశీలించగా వాటి శబ్దజాలంలో 40 రకాల ధ్వనులున్నాయనీ, అవి "సంభాషణ"కు చాలుననీ తేలింది.

పెద్ద ప్రమాదము సంభవించినప్పుడు కోతి ఒక్కసారే "ఓక్!" అని అరుస్తుంది. అది వినగానే కోతులు వెనక్కు తిరిగి పరిగెడతాయి. తనపిల్ల కనబడకపోతే తల్లికోతి "అయు!" అని అరుస్తుంది.

జంతువుల భాషకు సంబంధించిన సూత్రాలపరిశోధన, ఇతర గ్రహాలలో నివసించే మానవేతర జీవులతో సంభాషించే మార్గాల నన్వేషించడానికి శాస్త్రవేత్తలకు నిస్సందేహంగా తోడ్పడగలదట.

.....

ఎ. ఐ. సి. సి. కి బెంగాల్ శాసనసభా కాంగ్రెసుపార్టీ సూచన

కలకత్తా, జూన్ 24

కాంగ్రెసు శాసనసభ పార్టీలలో చేరదలిచిన కమ్యూనిస్టులు, ఇతర వామపక్షాలవారు ఉన్నట్లయితే వారిని మూడింట రెండువంతుల మెజార్టీ ఆమోదంతో చేర్చుకోవాలని ఒక సూచనను పశ్చిమబెంగాల్ శాసన సభా కాంగ్రెసుపార్టీ అఖిలిండియా కాంగ్రెసు కమిటీకి పంపింది.

స్వతంత్రులు, పి. ఎస్. పి. వారు కాంగ్రెసు శాసనసభా పార్టీలలో చేరదలిస్తే వారివిషయం సాధారణ మెజార్టీ పద్ధతిన నిర్ణయింపబడుతుందనికూడా పశ్చిమ బెంగాల్ పార్టీ సూచించింది.

—

మద్యధూమ పానాలకు భావే తీవ్ర వైముఖ్యం

కలకత్తా, జూన్ 24

మద్యపానాన్ని ధూమపానాన్ని ఆచార్య వినోబా భావే తీవ్రంగా ఖండించారు. జాతీయశాంతిని యీ రెండు విధాల లోపాలూ బలహీనపరుస్తాయని ఆయన అన్నారు.

చైనా ఈనాడు నల్లమందు దుర్వ్యాసం నుండి బైటపడిందని భారత దేశంలోని వారు త్రాగి మత్తెక్కి కూర్చుంటే చైనాను ఎదుర్కొడం కష్టమనీ శ్రీఆచార్యభావే అన్నారు.

—

బస్సురేట్లు పెంచరాదని శ్రీ వావిలాల విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 24

బస్సు రేట్లను పెంచాలన్న తన ప్రతిపాదనను రోడ్డురవాణా కార్పొరేషన్ విరమించుకోవాలని శాసన సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య రాష్ట్ర రవాణా మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ఒక మెమోరాండాన్ని నిన్న ఇక్కడ సమర్పించారు.

బస్సు ఛార్జీల హెచ్చింపువల్ల ప్రజానీకంలో అసంతృప్తి ప్రబలుతోందనీ, బస్సు రవాణా జాతీయకరణ మూల భావానికే విఘాతం కలిగిస్తుందనీ ఆయన తన మెమోరాండంలో తెలిపారు.

—

ఇరాక్‌లో 28 మంది కమ్యూనిస్టుల ఉరితీత

బీరుట్, జూన్ 24

ఇరాన్ లో నిన్నఉదయం 28 మంది కమ్యూనిస్టులు ఉరితీయబడ్డారని బాగ్దాద్ రేడియో ప్రసారము చేసింది.

1959 లో కిర్కుక్ హింసాకాండలో పాల్గొన్నారన్న కారణంగా వీరికి మరణశిక్ష విధించబడిందని ఉత్తర ఇరాక్ మిలటరీ గవర్నర్ చెప్పినట్లు రేడియో తెలిపింది.

ఇళ్ళలోఉన్నా వీధుల్లోనికి పశుబలంతోలాగి, ఉరితీసి, కాల్చి, శవాలను బీభత్సంచేసినారని ఆరోపించబడింది.

పి. సి. సి. సమావేశం:

మంత్రివర్గీయుల ఘన విజయం

తీవ్ర చర్చల అనంతరం రాజా రామేశ్వరరావు ప్రతిపాదించిన సంస్థాగత వ్యవహారాల తీర్మానం ఆమోదం

హైద్రాబాదు, జూన్ 24

నిన్న జరిగిన ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సర్వసభ్య సమావేశమందు శ్రీ రాజా రామేశ్వరరావు (ఎం. పి) ప్రతిపాదించిన సంస్థాగత వ్యవహారాల తీర్మానం ఆమోదించబడి ప్రభుత్వానికి అపఖ్యాతి తేగలట్లు కొందరు ప్రముఖులు ఉన్నత పదవులలో ఉన్నవారే అభిప్రాయాలు వ్యాఖ్యానాలు ప్రకటిస్తుండడము పట్ల ఆక్షేపణ తెలిపింది.

తన తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ రామేశ్వరరావుకాంగ్రెసువాదులంతా పటిష్టంగానుక్రమశిక్షణాత్మకంగాను, సమైక్యంగాను ప్రవర్తించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రజాసేవకే కాంగ్రెసు పార్టీ అంకితమైంది కావున కాంగ్రెసువాదులు ప్రజాసేవాపరత్వం చూపి ప్రజల మేలుకు కృషి చేయాలింది గా కూడా ఆయన కోరారు.

ఈ తీర్మానంపై చాలాసేపు తీవ్రవాదోపవాదాలు చెలరేగాయనీ చిట్టచివరకు తీర్మానం ఆమోదింపబడిందనీ తెలుస్తున్నది. ఈ సమావేశానికి ప్రతి కలవారికి ప్రవేశం ఇవ్వబడలేదు. నిన్న మధ్యాహ్నం ప్రారంభమైన ఎ.పి.సి.సి. సర్వసభ్య సమావేశం అర్థరాత్రివరకూ సాగింది.

శ్రీ రాజా రామేశ్వరరావు తీర్మానానికి అనుకూలముగా 201 ఓట్లు ప్రతికూలముగా 86 ఓట్లు వచ్చాయనీ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటిబ్రహ్మయ్య తర్వాత విలేఖరులకు తెలిపారు. శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఒక సవరణ తేగా అది 201-85 ఓట్ల తేడాతో ఓడింపబడినట్లుకూడా ఆయన తెలిపారు.

నిన్నటి ఎ. పి. సి. సి. సమావేశము దాదాపు మంత్రివర్గీయులకు, తద్వ్యతిరేకవర్గంవారికి ఎంతేత బలమున్నదో తేలుకోడానికి జరిగినట్లే ఎంచబడుతున్నది. చివరికి మంత్రివర్గీయుల పక్షానికే బలమున్నట్లు తేల్పబడింది. దాని ప్రధాన నిదర్శనం కార్యవర్గ సభ్యత్వానికి మంత్రివర్గ పక్షం వ్యక్తి శ్రీ కోటపున్నయ్య 208-73 ఓట్ల తేడాతో గెలుపొందడమే. మంత్రివర్గ వ్యతిరేక పక్షం అభ్యర్థి మాజీ పి. సి. సి. అధ్యక్షుడు మాజీ మంత్రి అయిన శ్రీ పిడతల రంగారెడ్డి ఈ సందర్భంగా ఓటమి పొందారు.

శ్రీ రాజా రామేశ్వరరావు ప్రతిపాదించిన సంస్థాగత వ్యవహారాల తీర్మానాన్ని ప్రతికూలంచేవర్గానికి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నాయకత్వం వహించారు. తీర్మానములోని చాలా పేరాగ్రాఫులు తొలగించాలనీ ఇటీవలి ఉపఎన్నికలలోను క్రిందటి జనరల్ ఎన్నికల్లోను లభించినఫలితాలపై సంతృప్తి వెల్లడించే పేరాగ్రాఫులనే ఉంచాలనీ శ్రీ అల్లూరి తమ సవరణ ద్వారా కోరారు. ఈ తీర్మానము కాంగ్రెసువాదులలో ఐకృతకు దారితీయబోదని శ్రీ అల్లూరి ప్రకటించారని తెలుస్తున్నది. ఆక్షేపించబడిన కొందరు ఉన్నతస్థాయి వ్యక్తుల ప్రసంగాలకు సంబంధించిన తీర్మానభాగము కేవలం కొందరు ప్రత్యేక కాంగ్రెసు వ్యక్తులనుద్దేశించినదేనని శ్రీ అల్లూరి అన్నారట. అదే నిజమయితే ఈతీర్మానంపట్ల సస్థ పెద్దల దృష్టిని ఆకర్షింపజేయడం అవసరమని శ్రీ అల్లూరి భావించారు.

శ్రీ రామేశ్వరరావు తీర్మానాన్ని వ్యతిరేకించినవారిలో మాజీ మంత్రులు శ్రీ వి. బి. రాజు, శ్రీకొండాలక్ష్మణ్ కూడా ఉన్నారు.

తీర్మానంలో ఉన్నత పదవులలోని వ్యక్తులు కొందరి ప్రసంగాల పట్ల ఆక్షేపణ తెలిపే భాగం కేంద్ర మంత్రి శ్రీ రఘురామయ్యకు సంబంధించి ఉద్దేశించినదే అయితే ఏదైనా చర్యతీసుకొనే ముందు సంజాయిషీని కోరాలని శ్రీ వి. బి. రాజు వాదించారట.

ఈ తీర్మాన చర్చ సందర్భంగా వ్యతిరేకవర్గంవారు ప్రస్తుతపరిపాలనా యంత్రాంగాన్ని తీవ్రంగా విమర్శించినట్లు తెలుస్తున్నది.

ఈ తీర్మానాన్ని బలపరిచిన ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తీర్మానంలో శ్రీ సంజీవయ్యగాని మరెవ్వరు గాని కావించిన ప్రసంగాల ప్రస్తావనే లేదన్నారు.

శ్రీ రఘురామయ్య ప్రసంగాలనే కేవలం ఆక్షేపిస్తూ తేబడిన మరో తీర్మానాన్ని తన అభ్యర్థనపై ప్రతిపాదకుడు ఉపసంహరించుకున్నట్లు పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య విలేఖరులకు తెలిపారు.

ప్రస్తుత ప్రదేశ్ రిటర్న

బొంబాయిలో మాజీ పాలకుని భవనమందు రు. 10 లక్షలబంగారం లభ్యం

గత మూడున్నర నెలల్లో 46.87 లక్షల విలువగల బంగారం పట్టుబడి

న్యూఢిల్లీ, జూన్ 24

పదునాల్గు వన్నె బంగారం కన్న అధికవన్నె గల బంగారం, కొన్ని బంగారు ఆభరణాలు గత మూడున్నర మాసాలుగా కేంద్ర ఎక్సయిజు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ 46.87 లక్షలకు పైగా ఉంటుందని అంచనా వేయబడింది.

బంగారం కంట్రోల్ నిబంధనల ప్రకారం బంగారాన్ని ప్రకటించవలసిన గడువు తేదీ ఫిబ్రవరి ఆఖరు తేదీ. అప్పటినుండి జూన్ 15 వరకు గల మధ్యకాలంలో ఈ ఆభరణాలు, బంగారమూ వశమయ్యాయి.

ఈ నెల మొదటి 15 దినాల్లోనే 8.87 లక్షల బంగారం పట్టుబడినట్లు ఒక ప్రకటనలో తెలుపబడింది.

ఈ మధ్యకాలంలో 2200సోదాలు జరుపబడ్డాయి.

ఈ సోదాల సందర్భంగా మిడ్నపూర్‌లో 8570 గ్రాముల బంగారు ఆభరణాలు దొరికాయి. అలాగే బాల్పోర్‌లో కూడా 7270గ్రాముల నగలులభించాయి, బొంబాయిలో ఒక మాజీ-సంస్థానాధిపతి భవనంలో 10 లక్షల విలువగల బంగారం బైటపడింది ఈ బంగారం భూమిలో దాచబడినందున విద్యుచ్ఛక్తి యంత్రాలతో ఆ రహస్య నిధికనుగొని నేలత్రవ్వితీశారు.

సినీనటి బి. సరోజాదేవి విందు

హైద్రాబాదు, జూన్ 24

ప్రముఖ సినీతార బి. సరోజాదేవి జూన్ 21వ తేదీన సారథీస్టూడియోస్‌లో స్థానిక పత్రికా రచయితలకు తదితర సినీరంగ ప్రముఖులకు విందు ఇచ్చారు, సరోజాదేవి అతిథులకు స్వాగతము చెప్పుతూ, అందరితోనూ పరిచయం చేసుకున్నారు.

సినీమాలలో నటించడానికిగాను తొలిసారిగా హైద్రాబాదు విచ్చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని ఏర్పాటుచేసిన ఈ సినీతార విందుకు జగపతి పిక్చర్స్ నిర్మాత రాజేంద్రప్రసాదు, దర్శకుడు వి. మధుసూదన్‌రావు, అక్కినేని నాగేశ్వరరావు ప్రభృతులు హాజరైనారు.

ఆమె జగపతి పిక్చర్స్‌వారి మూడవ చిత్రంలో శ్రీ నాగేశ్వరరావుతో కలిసి ప్రధాన భూమిక ధరిస్తున్నది.

అస్సాం రాష్ట్రంలో కల్లోల ప్రాంతాలు

జోలై, సిల్చార్, కరీంగంజ్ సబ్ డివిజన్‌లు

షిల్లాంగ్, జూన్ 24

ఖాసి, జైంతియా కొండల జిల్లాలోని జోలై, సబ్ డివిజన్ కాచార్ జిల్లాలోని సిల్చార్, కరీంగంజ్ సబ్ డివిజన్‌ల ఒక సంవత్సరంపాటు కల్లోల ప్రాంతాలుగా పరిగణిస్తూ అస్సాం గవర్నరు ఉత్తర్వు చేశారు. ఈ ప్రాంతాలలోని సాయుధదుండగుల అణచడానికై ఇట్టి చర్య తీసుకోబడింది.

అమోఘమైన చికిత్స

జమ్మివారి లివర్‌క్యూర్

పసిబిడ్డల లివర్, స్ప్లీన్ వ్యాధులకు పరమౌషధము

వ్యాధి లక్షణాలను ఆదిలోనే గుర్తించండి:

ఆకలి మందగించడం – అజీర్ణం – చిరాకుగా ఏడుస్తూండటం – కొంచెంగా జ్వరం – పొట్ట పెరగటం – మట్టిరంగుగా లేదా తెల్లగా విరేచనం.

జమ్మివారి డాక్టర్లు ముఖ్యమైన పట్టణాలకు ప్రతి నెలా వస్తారు. వివరాలకు వ్రాయండి:

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్

హెడ్ ఆఫీసు: మద్రాసు-4.

బ్రాంచీలు: బొంబాయి-4 — బెంగుళూరు-2 — కలకత్తా-7 — ఢిల్లీ-6 — కుంభకోణం — లక్నో-1 — నాగపూరు-1 — పాట్నా-1 — తిరుచినాపల్లి-2 — విజయవాడ-3 — విజయనగరం.

JV-11-78

గొప్ప వేలం అమ్మకం

I. హైద్రాబాద్ మోజంజాహీ మార్కెట్‌వద్ద జాక్ ఆర్చ్ నిర్మాణపు 2 మళ్లీలు మాచే 29-6-68 శనివారం ఉ॥ 10-0 గం. వేలంలో అమ్మబడును.

II. జాంబాగ్‌లో 170 చ. గజముల ప్లాట్ 29-6-68 అదేరోజు ఉ॥ 11-30 గం. వేలం.

యూనివర్సిటీ క్యాంపస్‌కు ఆనుకొని విద్యానగర్ ప్రాంతంలో ప్రతిది: 500 నుండి 1000 చ. గ. శ్రేణిలోగల ప్లాట్లు చ. గజం రు. 15/- చొప్పున లేక సమీప ధరకు అమ్మకమునకు లభించును.

పూర్తి వివరములకై సంప్రదించండి:

షా అండ్ కంపెనీ

C/o సెంట్రల్ ప్రాపర్టీ కార్పొరేషన్

హిమాయత్‌నగర్ పోస్టాఫీసు ఎదుట హైద్రాబాద్

(శుక్రవారం తప్ప మిగతా రోజులలో సా॥ 5 నుండి 8-గం. మధ్య)

ఫోన్. నెం: 35843

12 వ సంయుక్త వారం

అనుపమా వారి

ఈడూజోడూ (తెలుగు)

★ జగ్గయ్య, జమున, గుమ్మడి, రమణారెడ్డి, సూర్యకాంతం, మణిమాల, హేమలత.

రీగల్- ఖైరతాబాద్

ఆటలు: 6-00 మరియు 9-30.

తదుపరి మార్పు: రహత్ మహల్- ముషీరాబాద్

వెంకటలక్ష్మి ఖమ్మం మెట్ — జి. ఆర్. టాకీస్ హన్మకొండ

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్.

4 వ సంయుక్త వారం!

అనురూపా వారి: "అనురాగం"

(తెలుగు సాంఘిక చిత్రం)

దర్శకత్వం: రామినీడు. సంగీతం: పెండ్యాల.

తా: భానుమతి, జి. వరలక్ష్మి, గుమ్మడి.

సాగర్ ప్యారడైజ్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

—వాణీ విడుదల.

కేరళ ముఖ్యమంత్రిపై ఆరోపణలు

ప్రధానికి నివేదిస్తానని శ్రీ గోవిందన్ నాయర్

తిరువేంద్రమ్, జూన్ 24

కేరళ ముఖ్యమంత్రి శ్రీ శంకర్, పరిశ్రమల మంత్రిమీద అవినీతి ఆరోపణలుగల తన ఫిర్యాదును ప్రధాని శ్రీ నెహ్రూకు నివేదిస్తాననీ ఆ ఫిర్యాదుపై విచారణను కోరుతాననీ కె. పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ సి. కె. గోవిందన్ నాయరు నిన్న ప్రకటించారు.

నిన్న కేరళ ప్రదేశ్ కాంగ్రెసు, కేరళ శాసనసభ కాంగ్రెసు పార్టీల సంయుక్త కార్యవర్గ సమావేశము అనంతరం కేరళ శాసనసభ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశం ముఖ్యమంత్రి అధికార నివాస భవనం 'క్లిఫ్ హౌస్"లో జరిగింది. ఈ సమావేశములో శ్రీ గోవిందన్ నాయరు ప్రకటనను గురించి ఏమీ చర్చ చలేదు ముఖ్యమంత్రి శ్రీ శంకర్ విలేఖరులకు చెప్పారు.

శ్రీ నాయరు ముఖ్యమంత్రిపై కొన్ని ఆరోపణల విచారణకు ప్రధాని శ్రీ నెహ్రూను కోరుతానని శ్రీ గోవిందన్ నాయరు కానించిన ప్రకటనను గురించి విలేఖరులు ప్రశ్నించగా తాను ప్రత్యేకించి చెప్పేదేమీ లేదనీ ఎవరయినా తాము తలచిన అంశాన్ని ప్రధానికి నివేదించే హక్కు కలిగిఉన్నారనీ శ్రీ శంకరు అన్నారు.

కె.పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ నాయరు డిమాండును మీరు నిరసిస్తున్నారా అన్న ప్రశ్నకాయన లేదని ఎవరైనా తాము మంచిదని భావించినది చేయవచ్చుననీ శ్రీ శంకరు అన్నారు. మరో ప్రశ్నకు జవాబిస్తూ ఆయన తనకు సంబంధించినంతవరకూ అమలుసమస్యే లేదన్నాడు.

జూన్ 25న తాను ఢిల్లీ వెళ్ళుతున్నాననీ సాధారణముగా ఢిల్లీ వెళ్ళినప్పుడు ప్రధాని శ్రీ నెహ్రూ, హోం మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యలను కలుస్తానని ఈసారి కూడ అలాగే కలువగలననీ ఆయన అన్నారు.

పూరీ జగన్నాథస్వామి రథోత్సవ వేడుక

లక్షన్నర మందికిపైగా భక్తుల హాజరు

పూరీజగన్నాథ్, జూన్ 24

నిన్న ఇక్కడ జరిగిన శ్రీ జగన్నాథస్వామి రథోత్సవాన్ని తిలకించి స్వామిని అర్చించడానికిగాను లక్షన్నరకుపైగా భక్తులు హాజరైనారు.

కంసమర్దనానికి జగన్నాథుడు బృందావనంనుండి మధురకు ప్రయాణమై వెళ్ళినగాథకు చిహ్నంగా పూరీలో ఈ ఉత్సవాన్ని ప్రతియేటా జరుపుతారు.

దేవాలయం సింహద్వారం ముందు నుండి మధ్యాహ్నం ఒంటిగంటకు రథోత్సవం ప్రారంభమైంది. జగన్నాథుని రథంతోపాటు బలభద్రుడు, సుభద్రల విగ్రహాలున్న రథాలుకూడా ఊరేగింపులో ఉంటాయి. సాయంత్రం మయ్యేసరికి ఒక్క బలభద్రస్వామి రథం ఒక్కటే జగన్నాథస్వామి పూదోటలోని గృహమని ప్రసిద్ధిచెందిన గుండిచావడి చేరుకోగలిగింది. మిగిలిన రథాలు మధ్యదారిలోనే నిలిచిపోయాయి.

నిన్న ఈ రథోత్సవాన్ని తిలకించడానికి ఒరిస్సా గవర్నర్ డా॥ ఎ. ఎన్. ఖోస్లా, ఒరిస్సా ప్రభుత్వ మంత్రులు, ద్వారకాపీఠ శంకరాచార్యులు వచ్చారు.

ఈ రథోత్సవపు ఊరేగింపునకు ముందు సాలంకృతమైన ఏనుగులు నడిచాయి. జగన్నాథస్వామి దేవాలయం సంప్రదాయకసూపరింటెండెంట్ పూరీ సంస్థానాధిపతి శ్రీ వీరకిశోరదేవ్ ఆచార ప్రకారం బంగారు పల్లకిలో విచ్చేశారు.

తరువాత రథాన్ని ప్రజలులాగారు, ఒకటిన్నర మైళ్ల పొడవుగల పెద్ద బజారుద్వారా ఈ రథోత్సవం సాగి గుండిచావడి చేరింది.

ఈ రథాన్ని లాగడానికి కొందరు గ్రామస్థుల్ని నియమించారు. వారి శ్రమకు ఫలితంగా ఉచితంగా భూమిని ఆ గ్రామస్థులకు మంజూరు చేశారు.

మధ్యలో నిన్న ఆగిపోయిన రథాలను నేడుగుండిచావడికి కొంపోతారు.

వెనుకబడిన తరగతుల విద్యార్థులకు 85 శాతం కేటాయింపు

ప్రభుత్వానికి శ్రీనాగప్పవిజ్ఞప్తి

హైద్రాబాద్, జూన్ 24

ప్రతి కాలేజీలోనూ వెనుకబడినతరగతులన్నింటికీ మొత్తం 85 శాతము స్థానాలు, అగ్రవర్ణాల వారికి మిగతా 15 శాతం స్థానాలు కేటాయించాలన్న కొత్త ప్రతిపాదనను ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీనాగప్ప ఒక ప్రకటనలో సూచించారు.

తన సూచన సముచితంగానూ, న్యాయంగానూ ఉందనిఆయన పేర్కొన్నారు.

గ్రామ పంచాయతీలకు విస్తృతాధికారాలు

అభించగలవని డాక్టరు చెన్నారెడ్డి వెల్లడి

నల్లగొండ, జూన్ 24

గ్రామ పంచాయితీల సమగ్రచట్టం క్రింద గ్రామపంచాయితీలకు ఎక్కువ అధికారాలు, విధులు ఇవ్వనున్నట్టి పంచాయితీరాజ్, ప్రణాళికాశాఖ మంత్రి డా॥ ఎ. చెన్నారెడ్డి మంజూర్‌నగర్ పంచాయత్‌సమితి సమావేశంలో వెల్లడించారు.

ఈ అదనపు నిధులద్వారా గ్రామ పంచాయితీలు తమ ఆదాయాన్ని 50 శాతం పెంచుకోగలుగుతాయని ప్రణాళికా మంత్రి అన్నారు.

గ్రామ పంచాయితీలకు ఎగ్జిక్యూటివ్ అధికారుల నియామకానికి సంబంధించిన విషయాన్ని ప్రస్తావిస్తూ, కొన్ని పంచాయితీలకుకలిపి ఒక ఎగ్జిక్యూటివ్ అధికారిని నియమించాలేదా మహారాష్ట్రలో జరిగినట్టు గ్రామాధికారుల సేవలను వినియోగించుకోవాలా అన్న విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని డాక్టరు చెన్నారెడ్డి చెప్పారు.

త్వరలో ఈ విషయమై ఒక నిర్ణయము గైకొనబడుతుంది.

డా॥ జాఫరలీఖాన్‌కు వీడ్కోలు

సాదనగర్, జూన్ 24

స్థానిక ప్రభుత్వఆస్పత్రియందుసుమారు 5 సంవత్సరములు డాక్టరుగా పని చేస్తూ ప్రజాభిమాన పాత్రుడైన డా॥ జాఫరలీఖాన్ యిచటినుండి బదిలీ అయి భువనగిరికి పోవు సందర్భమున గైర్రిస్ అండ్ సీడ్సు మర్చెంట్సు అసోసియేషన్ వారు వీడ్కోలు సేనీటి విందు ఏర్పాటు చేశారు. పురప్రముఖులు, ప్రభుత్వోద్యోగులు విచ్చేశారు. మ్యాజిక్ ప్రదర్శనముకూడా జరిగినది.

రాష్ట్ర స్వతంత్రపార్టీ నూతన కార్యవర్గం

ప్రధాన కార్యదర్శి పదవి ఖాళీ

హైద్రాబాద్, జూన్ 24

రాష్ట్ర స్వతంత్రపార్టీ సర్వసభ్య సమావేశం జూన్ 22న గుంటూరులో జరిగినప్పుడు రాష్ట్ర కార్యవర్గానికి యీదిగువవారు ఏకగ్రీవముగా ఎన్నికైనారు:

శ్రీయుతులు గౌతులచ్చన్న (అధ్యక్షుడు), జి. చంద్రమౌళి (ఉపాధ్యక్షుడు), సి. ఎల్. నరసింహారెడ్డి (ఉపాధ్యక్షుడు), రామచంద్రరావు దేశపాండే (ఉపాధ్యక్షుడు), ఐ.ఎల్. ఎన్. శాస్త్రి (సంయుక్త కార్యదర్శి), పి. రామకృష్ణారెడ్డి (సంయుక్త కార్యదర్శి) పైడా వెంకటనారాయణ (కోశాధిపతి).

మరో 25 మంది సభ్యులుకూడా ఎన్నికైనారు. ప్రధాన కార్యదర్శి పదవి ఖాళీగా ఉంచబడింది. ఆ పదవి భర్తీఅయ్యేవరకూ సంయుక్త కార్యదర్శి శ్రీ ఐ. ఎల్. ఎన్. శాస్త్రి కార్యభారం నిర్వహిస్తుంటారు.

కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన వారిలో ఎస్.ఎన్. రెడ్డి, టి. కృష్ణమ్మ పి. రాజగోపాలనాయుడు, సి. హెచ్. పరశురామనాయుడు, డా॥ హెచ్. ఆర్. నారంగ్, వైదొలుగుతున్న అధ్యక్షుడు జెజవాడ రామచంద్రారెడ్డికూడా ఉన్నారు.

జార్స్ మైదానంలో భీషణ పోరాటం

కొనసాగుతున్నట్లు వార్త

వియత్నాం, జూన్ 24

జార్స్‌మైదానంలో భీషణ పోరాటము ఇంకా కొనసాగుతున్నట్టు ఇక్కడికి వార్తలు అందుతున్నాయి.

కమ్యూనిస్టు పాథెట్‌లావోదళాలు జాన్‌టాన్‌పై దాడి సల్పినాయనీ, అయితే వాటిని త్రిప్పికొట్టడము జరిగిందని జనరల్ కాంగ్‌లే తటస్థవర్గ సైన్యాధికారులు తెలియజేశారు.

డెట్రాయిట్‌లో లక్ష మంది ప్రజలప్రదర్శనలు

నీగ్రోలపట్ల విచక్షణ చూపుతున్నందుకు నిరసన

డెట్రాయిట్ (మిచిగన్), జూన్ 24

అమెరికాలో రంగు జాతుల విచక్షణ పట్లనిరసనగా నిన్నజరిగిన ప్రదర్శనల్లో లక్షమంది ప్రజలు-ఎక్కువగా నీగ్రోలు-పాల్గొన్నారు.

నీగ్రోల హక్కులకై శ్రమిస్తున్న మార్టిన్ లూథర్ కింగ్, మేయర్ జెరోంకావంగ్, యునైటెడ్ ఆటో వర్క్స్ అధ్యక్షుడు వాల్టర్ రిథర్‌లు కూడా ప్రదర్శనల్లో పాల్గొన్నారు.

మిసిసిపిలోని బిలోక్సీలో కూడా ఇలాగే నీగ్రోల ప్రదర్శనలు జరుగగా 65 మంది నీగ్రోలు. అరెస్టయ్యారు. నీగ్రోలవెంట ఉన్న 3 గురు అమెరికన్‌లు కూడా అరెస్టయ్యారు. వారిలో ఇద్దరు మంత్రులు.



లండన్‌లో రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ జూన్ 22రాత్రి బసచేసిన విన్జర్ కాజిల్ ప్రాసాదం-ఫేస్‌నది దృశ్యాలు- విమానంనుండి తీసినఫోటో.

కమ్యూనిస్టుపార్టీవారి ఆందోళన జాతివ్యతిరేకలక్ష్యం కలది

—శ్రీ ఎస్.ఎం జోషి ప్రకటన

పూనా, జూన్ 24

ధరల పెరుగుదలను నిరోధించాలనీ, నిర్బంధపాదుపు పథకం పనికిరాదనీ, భారీ పన్నులను వ్యతిరేకించాలనీ యిప్పుడు భారత కమ్యూనిస్టుపార్టీ పెద్దపెట్టున ఉద్యమం ప్రారంభించడం కేవలం ఒక పన్నుగడ అనీ మనదేశానికి ఏర్పడిన చైనా ఉపద్రవం వైపునుండి ప్రజలదృష్టిని మళ్లించి కమ్యూనిస్టు పార్టీకి ఏర్పడిన ఇబ్బందికర వాతావరణంనుండి బైటపడడమే ఈ ఉద్యమం ఉద్దేశమనీ ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. జోషి అన్నారు.

ప్రభుత్వం కావించిన కొన్ని చట్టాలను వేసిన కొన్ని పన్నులను వ్యతిరేకిస్తూ కోటిమందిసంతకాలతో మాగ్నా కార్టావంటిది ఒకటి పార్లమెంటుకు సమర్పించాలని ఉద్యమిస్తున్న కమ్యూనిస్టుపార్టీ భారతదేశ కార్మికరైతాంగము సంతకాలన్నీ సేకరించి చైనా అధ్యక్షునికి, చౌఎన్‌లైకి, మావోకు ఇలాంటి మహాజన్ వారి దురాక్రమణను వ్యతిరేకిస్తూ ఎందుకు అందజేయలేకపోయిందనికూడా కొన్నిరాజకీయ వర్గాలు ప్రశ్నిస్తున్నాయి.

ప్రజా సోషలిస్టుపార్టీ ప్రతిపక్షాలే అయినప్పటికీ కమ్యూనిస్టుల ధోరణిలో ప్రవర్తించజాలదనీ చైనా ఉపద్రవాన్ని ఎదుర్కొడానికి ముందు దేశరక్షణశక్తిని అధికం చేయడమే ముఖ్యమని పి. ఎస్. పి. భావిస్తున్నదనీ శ్రీ జోషి అన్నారు.

కమ్యూనిస్టుల జాతివ్యతిరేకలజ్వాలతో తయారవుతున్న ఉద్యమానికి కార్మికులు చేయూత నివ్వరాదని శ్రీ జోషి హెచ్చరించాడు. అయితే ప్రజా సోషలిస్టుపార్టీ కూడా సెప్టెంబరు ఆఖరు వారంలో పార్లమెంటు భవన ముందు బ్రహ్మాండమైన ప్రదర్శనలు జరప నిర్ణయించిందనీ ఈ ప్రదర్శనల్లో అన్నిరాష్ట్రాలవారు. ఉంటారనీ ప్రస్తుత ప్రభుత్వాన్ని రాజీనామా ఇవ్వాల్సిందిగా ఈ ప్రదర్శకులుకోర్తారనీ శ్రీ ఎస్.ఎం జోషి వెల్లడించారు. ప్రభుత్వం చేస్తున్న వృథా ఖర్చును ఆయన నిరసించారు.

రష్యాకు భారతీయ సర్కస్ బృందం

న్యూఢిల్లీ, జూన్ 24

భారతీయుల సర్కస్ బృందం ఒకటి రేపు మాస్కోకు బయలు దేరుతున్నది.

ఈ సర్కస్ బృందం రష్యాలో మూడు నెలల పాటు పర్యటించి ప్రదర్శనలిస్తుంది. రష్యాలో ఈబృందం రష్యా సర్కస్ బృందానికి అనుబంధింపబడి వివిధ నగరాలకు వెళ్తుంది.

శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి

భారత సాంఘిక సేవారాష్ట్ర శాఖాధ్యక్షుడుగా ఎన్నిక

హైద్రాబాదు, జూన్ 24

ఏ కార్యకర్త కూడా వరుసగా రెండుసార్లకుమించిపదవీకాలాన్నికొనసాగించరాదన్నది తన దృఢవిశ్వాసమని విద్యాశాఖా మంత్రి శ్రీ పి. వి. జి. రాజు అన్నారు.

ఇండియన్ కౌన్సిల్‌ఆఫ్ సోషల్ వర్కు రాష్ట్ర శాఖల సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహిస్తూ పైవిధంగా అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో సంఘసేవా సంస్థలకు గుజరాత్ గవర్నరుమెహిదీనవాజ్ జంగ్ చేసిన సేవలను ఆయన ప్రస్తుతించారు.

ప్రస్తుతంచెప్పుకోదగ్గ అభివృద్ధిజరగడము లేనటువంటి జిల్లాలలో తమ కార్యక్రమాలను త్వరితగతి చేయవలసిందిగా శ్రీ రాజు సభ్యులకు సలహా ఇచ్చారు.

ఇండియన్ కౌన్సిల్‌ఆఫ్ సోషల్ వర్కు నూతనాధ్యక్షుడుగా శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిఎన్నికైనారు. ముగ్గురు ఉపాధ్యక్షులు, 21 మంది కార్యవర్గ సభ్యులు కూడా ఎన్నికైనారు

దేశంలో సహకారవ్యవసాయ సంఘాల ప్రగతి

న్యూఢిల్లీ, జూన్ 24

దేశంలో యిప్పటి వరకూసుమారు 1827 వ్యవసాయ సంఘాలు ఏర్పాటు చేయబడ్డాయనీ, వాటిలో 955 సమూనా ప్రాంతాలలోనూ, 872 యితర ప్రాంతాలలోనూ కలవనీ కేంద్ర సమాజవికాస సహకార మంత్రిత్వ శాఖకు చేరిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

సమూనా ప్రాంతాలలోని సంఘాలు సుమారు ఒక లక్ష ఎకరాలభూమిని సమీకరించాయి. ఆ సంఘాల మొత్తం సభ్యత్వం 17,000 ఇతర ప్రాంతాలలోని సంఘాలు 1.1 లక్షల ఎకరాల భూమిని సేకరించాయి. సభ్యుల మొత్తం సంఖ్య 18,000.

సమూనా ప్రాంతాలలో ఉమ్మడి సంఘాల కంటే సంయుక్త వ్యవసాయ సంఘాలే ఎక్కువ. ఆ ప్రాంతాలలో కల 955 సంఘాలలో 872సంయుక్త వ్యవసాయ సంఘాలు.

ఇతరచోట్ల ఉమ్మడి వ్యవసాయ సంఘాలే ఎక్కువ. అక్కడి 872 సంఘాలలో 347 ఉమ్మడి వ్యవసాయ సంఘాలు.

సమూనా ప్రాంతాలలో వ్యవసాయ సంఘాల స్థాపనలో ప్రథమ ఉత్తర ప్రదేశ్‌ది. ఆ రాష్ట్రంలో తలసరి సగటున 5 ఎకరాలున్న రైతులందరూ ఈ సంఘాలలో చేరారన్న మాట. రాష్ట్రాలవారీ వివరాలు: మహారాష్ట్ర 9 136; పంజాబ్: 47; మైసూరు: 104; మధ్య ప్రదేశ్: 72; మద్రాసు: 47; రాజస్థాన్; 44; ఒరిస్సా: 31; కేరళ: 33; గుజరాత్: 24; బీహార్: 26; పశ్చిమ బెంగాల్: 19; ఆంధ్రప్రదేశ్: 16; అస్సాం: 8; జమ్ము కాశ్మీరు: 10,

యూనియను ప్రాంతాలైన ఢిల్లీ, హిమాచల ప్రదేశ్, మణిపూర్, పుదుచ్చేరి, త్రిపురాలో 22 సహకార వ్యవసాయ సహకార సంఘాలు ఏర్పాటు చేయబడ్డాయి.

సమూనాల క్రింద తీసికొనిప్రాంతాలకు ప్రాంతాలలో సహకార వ్యవసాయ సంఘాలను మహారాష్ట్రదేశ్ అగ్రస్థానం. ఆ రాష్ట్రంలోని యితర ప్రాంతాలలో 238 సంఘాలు నెలకొల్పబడ్డాయి. రాష్ట్రాలవారీ వివరాలు: పంజాబ్ 199, ఉత్తరప్రదేశ్, 83; కేరళ 67; రాజస్థాన్ 55మధ్యప్రదేశ్ 45; మైసూరు 42 ఆంధ్రప్రదేశ్ 30; గుజరాత్ 25; బీహారు 24; అస్సాం 13; పశ్చిమ బెంగాల్ 13; మద్రాసు 10; జమ్ము కాశ్మీర్ 5; యూనియన్ ప్రాంతాలు 9.

సహకార వ్యవసాయ కార్యక్రమాన్ని పెంపొందించడానికి గ్రామస్థాయి కార్యకర్తలను 1961-62, 1962-63లో వినియోగించుకున్నారు. 1963-64లో ప్రారంభించే కొత్త సమూనా ప్రాజెక్టులకు సుమారు 60 మంది గ్రామస్థాయి కార్యకర్తలను అదనముగా వినియోగించుకోవాలని సిఫార్సు చేశారు. గ్రామస్థాయి కార్యకర్తలఖర్చులో సగంవంతు కేంద్రప్రభుత్వము భరిస్తుంది.

నల్లగొండకు 1830 టన్నుల రసాయనిక ఎరువు కేటాయింపు

హైద్రాబాద్, జూన్ 24

1963-64 సంవత్సరకాలానికి నల్లగొండ జిల్లాపరిషత్తుకు వ్యవసాయ శాఖ 1830 టన్నుల రసాయనిక ఎరువులు కేటాయించింది.

జులై 20 నాడు సగరానికి రాష్ట్రపతి రాక

హైద్రాబాదు, జూన్ 24

రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ జులై 20న హైదరాబాదుకు విచ్చేసి, పదిహేను రోజులపాటు ఇక్కడ ఉండగలరని తెలుస్తున్నది.

లేఖిని

ప్రభుత్వానికి ఇంజనీరింగ్ విద్యార్థుల విజ్ఞప్తి

ఆర్యా!

ఈ సంవత్సరపు ఉస్మానియా విశ్వవిద్యాలయపు ఇంజనీరింగ్ కళాశాల పరీక్షా ఫలితాలు (ఫైనలు, ప్రీ, ఫైనలు) చాలా అధ్వాన్నముగా ఉన్నాయి. పెక్కుమంది ఫేలయ్యారు.

ఆంధ్రా, వేంకటేశ్వర, తదితరవిశ్వవిద్యాలయాలలో ఒక సంవత్సరము పరీక్ష తప్పిన విద్యార్థులను తరువాత సంవత్సరం చదువనిచ్చుతూ, తప్పిపోయిన పరీక్షకు కూర్చోవడానికి అవకాశాలున్నాయి కానీ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అందుకుభిన్నంగా ఉంది. పెక్కుమంది విద్యార్థులు గత మే నెలనుండి ఇప్పటి వరకూ పైతరగతులకు హాజరయినారు. వారు ఫేల్ అయిన కారణముగా అమాంతంగా తీసివేస్తే మానసిక బాధకు తీవ్రంగా గురికాక తప్పదు. అందువల్ల 3/4, 3/5 ఇంజనీరింగ్ పరీక్షలలో ఫెయిలయిన విద్యార్థులకు పైతరగతులలో కేవలం అటెండెన్స్ ఇచ్చుకోగలిగే అవకాశం కలిగించాలని ప్రభుత్వాన్ని, కళాశాలఅధికారులను కోరుచున్నారు.

ఇట్లు

ఇంజనీరింగ్ కళాశాలవిద్యార్థులు

నేటి రాత్రి

అదనముగా చేర్పబడిన వాటితో క్రొత్త ప్రింటు

కె. ఆసిఫ్స్ ఉత్తమ సాంఘిక చిత్రం

మొగలేఆజం

తా: దిలీప్‌కుమార్, మధుబాల, పృథ్వీరాజ్.

అంజలి

(డీలక్స్ థియేటర్) సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-15, 9-30.

స్త్రీలకు ప్రత్యేక వసతి గలదు.

19 వ వారం!

పుష్ప పిక్చర్స్ వారి:

తాజ్ మహల్

(ఈస్ట్‌మన్ కలర్)

ప్రభాత్- హైద్రాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30

—విజయ రిలీజ్.

6 వ సంయుక్త వారం

వాసు ఫిలిమ్స్ (మద్రాసు)

భరోసా

తా: గురుదత్, ఆషాపరేఖ్, మహమూద్, సుభాషిణి.

దర్శకత్వం: కె. శంకర్. సంగీతం: రవి.

రాయల్- హైద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6-15, 9-30.

మనోహర్- సికింద్రాబాద్

ఆటలు: 6-15, 9-30.

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

చిట్యాలలో పంచదార కొరత

(గోలకొండ పత్రిక విలేఖరి)

నల్లగొండ, జూన్ 24

చిట్యాల గ్రామములో పంచదార లభించటం చాలా కష్టంగా యున్నది. స్థానిక హోటల్ యజమానులు మావిలేఖరితో మాట్లాడుతూ రోజుకు ఒక్కటికి రెండు రూపాయలు పెట్టి బ్లాకులో కొంటున్నాము బహిరంగా కొన్ని సమయాలలో పంచదార దొరకుటలేదుఅని అన్నారు.

అధికఖరీదుగల ఈ గ్రామానికి రెండు రధాలుగా 4 పంచదార పంచదారను మాత్రమే ప్రభుత్వం సరఫరా చేసినది. ఈ కోటా సరిపోవ దున వినియోగదారులు బ్లాకు మార్కెట్‌లో పంచదారను కొనవలసిన పరిస్థితి నెదుర్కొనుచున్నది.

ఎలికట్ట గ్రామంలో ఫిలిం ప్రదర్శనలు

నల్లగొండజిలా సమాచార పౌరసంబంధాలశాఖ మునుగోడ్ బ్లాకులోని ఎలికట్టగ్రామంలో అధికోత్పత్తి దేశరక్షణ విషయాలపై కొన్నిడాక్యుమెంటరీ ఫిలిలు ప్రదర్శించారు.

ఈ సందర్భంలో సమాచారశాఖాధికారి శ్రీ సి. వి. నర్సింహారెడ్డి ప్రసంగిస్తూ మనదేశములో ఏర్పడిన అత్యవసర పరిస్థితి దృష్ట్యా వ్యావసాయిక, పారిశ్రామిక రంగంలో అధికోత్పత్తిని సాధించాలన్నారు. మన స్వాతంత్ర్యం పొందిన అచిర కాలలోనే గణనీయమయిన అభ్యున్నతిని సాధించాము. మనఅభివృద్ధిని సహించని మన పొరుగు రాజ్యం మనతో స్నేహముగా నటిస్తూనే మన దేశ సరిహద్దులపై దురాక్రమణను ప్రారంభించింది. మన దేశ సరిహద్దుల పరిరక్షణకు మనం నిర్విరామంగా కృషిని ప్రారంభించాలని పేర్కొన్నారు.

పాలేడున్ వాసవారాలు

మెసర్స్ కలంసూర్యనారాయణ ఉస్మాన్ గంజ్ అండ్ కమీషన్ ఏజంటు
నెం. 41412 (42262)
హైదరాబాద్, జూన్ 24
(క్వింటల్ ధరలు)
(క్వింటల్ అంటే 100కిలోగ్రాములు)

పాలాకులు బియ్యం	55-00 58-00
గుజ్జులు	60-00 62-00
19 నెంబర్లు	53-00 58-00
దొడ్డ బియ్యం	50-00 52-00
బసంగి	50-00 52-00
నాణకదాములు	57-00 61-00
బంగారుతీగలు	68-00 70-00
గొట్టె బియ్యం	48-00 48-00
24 నెంబర్లు	62-00 68-00
ఎస్. కె. కె. బియ్యం	62-00 67-00
కొత్తసాంబర్లు	65-00 75-00
పాతసాంబర్లు	68-00 78-00
కుసుమబియ్యం	60-00 61-00
పచ్చన్నలు	37-00 38-00
తట్టిబొర్లులు	29-00 38-00
తెల్లబొర్లులు	42-00 48-00
పసుపు	146-00 147-00
కందులు పెద్దవి	60-00 67-00
కందులు చిన్నవి	58-00 61-00
మినములు	70-00 75-00
సెనగలు	44-00 45-50
పెసలు	40-00 44-00
ఉలవలు	30-50 31-00
తెల్లం	100-00 115-00
మిరపకాయలు	220-00 290-00
చింతపండు	45-00 75-00
వుల్లిగడ్డ	22-00 26-00
యెల్లిగడ్డ	85-00 90-00
తెల్లనువ్వులు	100-00 110-00
ఆముదాలు	57-00 59-00
ధనియాలు	70-00 75-00
కుసుమలు	45-00 48-00
ఇలాసిపప్పు పెద్దది	100-00 112-00
ఇలాసిపప్పు సం॥కి	72-00 81-00
జన్నిగోధుమలు	60-00 70-00
బర్బతిగోధుమలు	52-00 58-00

ప్రకటన

పొరాబ్ బ్రదర్స్ యొక్క తిరిగి యేర్పాటు చేయబడిన కంపెనీ (1-8-1951) కోటాల మార్పు లేక గుర్తింపు గురించి జాయింట్ చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఇంపోర్ట్సు అండ్ ఎక్స్‌పోర్ట్సు మద్రాసుకు దరఖాస్తు పెట్టుకొనియున్నారు. పైన పేర్కొనబడిన మార్పుకు ఏ విధమైన అభ్యంతర గాని వుండేయెడల యీ ప్రకటన తేదీను డి 3 వారములలోపున తమ అభ్యంతరములను వ్రాతపూర్వకంగా జాయింట్ చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఇంపోర్ట్సు అండ్ ఎక్స్‌పోర్ట్సుకు పంపవలెను.

పొరాబ్ బ్రదర్స్
బ్యాంక్ వీధి, హైద్రాబాద్ (ఆం.ప్ర)

తేది: 25-6-63

నేటి రాత్రి నేటి రాత్రి



తా: ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, కాంతారావు, రాజసులోచన, రేలంగి, గిరిజ, మిక్కిలినేని, కన్నాంబ, పెరుమాళ్లు.

దర్శకత్వం: కె. బి. నాగభూషణం
సంగీతం: ఘంటసాల.

కమల్ హైదరాబాద్. అలంకార్ సికింద్రాబాద్.

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం.

—ఈ స్టిండియా విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

ఉద్రేకపరచు అత్యుత్తమ సన్నివేశములుగల చిత్రం.
చిత్రకళా సమర్పించు:

కానిస్టేబుల్ కూతురు (తెలుగు)

తా॥ కృష్ణకుమారి, జగ్గయ్య, కాంతారావు, బాలసరస్వతి, గుమ్మడి, రమణారెడ్డి.

దర్శకత్వం: తాపీ చాణక్య.

దీపక్-హైద్రాబాదు రాజేశ్వర్-సికింద్రాబాదు

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-0, 9-30 గం.

మరియు రామా-వరంగల్ చిత్రలోక్ విడుదల.

Edited Printed and published by N. Narsimha Reddy M.A., for the Golkonda publication Ltd. at Golkonda Printingpress Hyderabad



హైదరాబాద్-ఎ

బుధవారం జూన్ 26
405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాతి, కార్యక్రమవివరణ, 6-45 భక్తిరంజని 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశము, 7-20 కె. అణ్ణామలై చెట్టియారు 7-45 వి. ఎ. మఫారే: సితార్ 8-00 ఆం-వా. 8-15 దేశభక్తి పాటలు 8-30 టి. ఎస్. చంద్రశేఖరన్: వేణువు 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యమము, 1-00 మహిళా సమాజం స్త్రీల కార్యక్రమము, మీరు కోరిన పాట వీరమాత పన్నా నాటిక పిలుస్తోంది నారీలోకం మాటామంతి మంగళం 1-30 వి. ఎ. మఫారే: సితార్ 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాద్ బి వలె 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, కార్యక్రమ వివరణ, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 కన్నడ శ్రోతలకు 7-00 తె-వా, 7-15 ఆదాన్ ప్రదాన్ గుజరాతీ సాహిత్యమే వీరకావ్య

కందిపప్పు పెద్దది	82-00 89-00
కందిపప్పు చిన్నది	80-00 83-00
సెనగపప్పు	54-00 56-00
మినుపపప్పు	100-00 103-00
పెసరపప్పు	66-00 69-00
పల్లు నూనె 10కిలో	18-12 18-25
కల్లిపిండి	25-00 25-25
అనుములు	
పత్తిగింజలు	37-00 39-00

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 భోరదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-45 భక్తిరంజని: 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటివిశేషం, 7-20 చతురంగం కదంబకార్యక్రమము 7-30 అన్నవరపు రామస్వామి: వయొలిన్ 8-00 ఆం-వా, 8-15 హైద్రాబాదు వలె, 8-30 హైదాబాదు వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము పద్మపఠన, ప్రస్తుత విశేషం-మనకరవ్యము ఫిల్మ్ సంగీతం, 1-00 మహిళా సమాజం 1-30 భారతదేశం: చైనాభూతం రూపకం 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, ప్రబోధగేయం భూసార పరిశీలన బావగారి కబుర్లు భాగవతంనుండి పురాణ కాలక్షేపం, ప్రకటనలు, ధరలు, వాతావరణము. 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, చెప్పుకోతగ్గ వార్తలు, 7-30 బొమ్మరిల్లు పాటలు, 7-45 రణదుందుభి 8-00 నాటికి నేడు నాటిక రచన: విశ్వనాథ కవిరాజు 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 వాద్య బృందం. 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఇండియా - చైనాభూతం, 9-30 ఆంగ్ల ప్రసంగం 9-45 లలిత సంగీతం: విజయమూరిలక్ష్మి 10-00 అన్నవరపు రామస్వామి: వయొలిన్ 10-30 ఆ-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

కమ్యూనిస్టు పార్టీ సైద్ధాంతికకృషి లక్ష్యాలు

మాస్కో, జూన్ 24

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ విస్తృత సమావేశంలో కేంద్రకమిటీ కార్యదర్శి లియొనిడ్ ఇల్యిచెవ్ నివేదిక చదివాడు.

సైద్ధాంతిక విషయాలగూర్చి విస్తృత సమావేశం జరగడం, పార్టీయొక్క, దేశంయొక్క సైద్ధాంతిక, రాజకీయ జీవితంలో ఒక ముఖ్య ఘటనఅని తెలియజేశారు ఇల్యిచెవ్. ఆయనింకా యిలా అన్నారు:

సోవియట్ దేశం కమ్యూనిస్టు సమాజ నిర్మాణానికై నిర్ణయాత్మకమైన పోరాటం సాగిస్తూంది. కాబట్టి సైద్ధాంతిక కృషి ప్రమాణాలను పెంపొందించి వాటిని యిటీవలి సంవత్సరాలలో సోవియట్ సమాజజీవితంలో వచ్చిన సాంఘిక-ఆర్థిక పరిణామాలకు అనుగుణ్యంగా చేయవలసిన అవసరం సోవియట్ కమ్యూనిస్టు పార్టీకున్నది

గత దశాబ్దంలో జరిగిన సాంఘిక రాజకీయ మార్పులు నేటి సంతతినీ, భావిసంతతులనూ ప్రభావితంచేస్తాయి.

ఈ దశాబ్దం పెట్టుబడిదారీవ్యవస్థతో సాగే ఆర్థిక పోటీలో ఒక పెద్దమలుపు ఐయింది. సోవియట్ దేశపు ఆర్థికశక్తి రక్షణశక్తి నిర్ణయాత్మకముగా పటుతరమైన దశఅది.

గడచినదశాబ్దంలో సోవియట్ దేశం గొప్ప ఆర్థిక, శాస్త్రవిజ్ఞాన, సాంకేతిక ప్రగతిని సాధించింది. రాజకీసారంగంలో సామ్యవాద ప్రజాస్వామ్యం వికసించింది; దేశ జీవితంలో కమ్యూనిస్టు పార్టీపాత్ర పెంపొందింది. వ్యక్తిఆరాధనతత్వంపైన, దానిచుట్టూ శిలాలపైన పోరాటం సాగించి పార్టీ విజయం సాధించింది.

వ్యక్తి ఆరాధనతత్వం

వ్యక్తి ఆరాధన తత్వపు దుష్ఫలితాలను నిర్మూలించడంతో, పార్టీ ప్రజలు, సాధించిన విజయాలన్నీ అప్రతిష్ఠపాలై ప్రజలెంచుకున్న చారిత్రిక మార్గం ఎంతవరకు సరియైనదనే శంక జనిస్తుందని సామ్యవాదానికి శత్రువులయిన వారుఆశపడ్డారు, కాని ఆఆశలు అడియాసలయ్యాయి.

విదేశాంగ విధానంలో గత దశాబ్దంలో, విభిన్న సాంఘిక వ్యవస్థల శాంతియుత సహజీవన లెనినిస్టుసూత్రాలశక్తి నిరూపితమైంది. అంతర్జాతీయముగా సోవియట్ దేశ పలుకుబడి బాగాపెరిగి, మనకాలపు ప్రధాన సమస్యల పరిష్కారంలో దానిపాత్రబాగా ఎక్కువయింది.

సామ్యవాద అభివృద్ధి నిరోధకులకు వ్యతిరేకంగా, శాంతిసామ్యవాదాలకై పోరాడే శక్తులన్నిటికీ సోవియట్ దేశం పెట్టనికోట అయింది.

శాంతి పోరాటం

సైద్ధాంతికరంగంలో గతదశాబ్దంలో ఘన విజయాలు సాధించబడ్డాయి, నేటి పరిస్థితులలో యుద్ధమూ శాంతీ సమస్యకు సృజనాత్మకమైన పరిష్కారం మార్క్సిజ - లెనినిజం సిద్ధాంత, ఆచరణలకు అమూల్యమైన దోహదం. కమ్యూనిజమూ శాంతీఅనేవి అవిభాజ్యమైనవి. సామ్యవాదం కోసమైపోరాటానికి శాంతి పోరాటం ముఖ్యావశ్యకం.

రివిజనిజం, పిడివాదం, సంకుచిత పాక్షికవాదం - వీటికి వ్యతిరేకముగా సోవియట్ కమ్యూనిస్టుపార్టీ సాగించే సైద్ధాంతిక పోరాటం మార్క్సిజం - లెనినిజాల సృజనాత్మక వికాసానికయి సాగేపోరాటం.

మార్క్సిజం - లెనినిజం, శ్రామిక వర్గ అంతర్జాతీయతా సూత్రాలపయి అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యత పటిష్ఠతకు మనపార్టీ చేయగలిగినదంతా చేస్తూంది. చైనా కమ్యూనిస్టు పార్టీకి వ్రాసిన లేఖలలో మన పార్టీ సోదరపార్టీల ఐక్యతను పటిష్ఠం చేయడం గురించి తన భావాలను ప్రకటించింది.

సామ్రాజ్యవాదులుమనపైసైద్ధాంతికంగా కూడా దాడి చేస్తున్నారు.

కమ్యూనిస్టు వ్యతిరేక శక్తులకు అమెరికన్ గుత్త వ్యాపార బూర్జువావర్గం నాయకత్వం వహిస్తూంది. రాజకీయ రంగంలోనే కాక సైద్ధాంతికరంగంలో కూడా అమెరికన్ సామ్రాజ్యవాదమే యీ నాయకత్వం వహిస్తూంది.

కమ్యూనిస్టు, బూర్జువా భావాల శాంతియుతసహజీవనమన్నట్లయితేమన వ్యతిరేకుల చేతుల్లో కీలుబొమ్మలై, శ్రామిక ప్రజల ప్రయోజనాలను దెబ్బకొట్టడమన్న మాట. సిద్ధాంతాల శాంతియుత సహజీవనం ఎన్నడూ లేదు, ఉండజాలదు. విరుద్ధవర్గాలున్నంత కాలమూ వర్గ పోరాటముంటుంది.

కమ్యూనిజం విజయంకోసంసాగే పోరాటంలో సైద్ధాంతికరంగం అత్యంత ముఖ్యమైనవాటిలో ఒకటి" అన్నారాయన.

సైద్ధాంతిక విషయాలగూర్చి విస్తృత సమావేశం జరగడం, పార్టీయొక్క, దేశంయొక్క సైద్ధాంతిక, రాజకీయ జీవితంలో ఒక ముఖ్య ఘటనఅని తెలియజేశారు ఇల్యిచెవ్. ఆయనింకా యిలా అన్నారు:

సోవియట్ దేశం కమ్యూనిస్టు సమాజ నిర్మాణానికై నిర్ణయాత్మకమైన పోరాటం సాగిస్తూంది. కాబట్టి సైద్ధాంతిక కృషి ప్రమాణాలను పెంపొందించి వాటిని యిటీవలి సంవత్సరాలలో సోవియట్ సమాజజీవితంలో వచ్చిన సాంఘిక-ఆర్థిక పరిణామాలకు అనుగుణ్యంగా చేయవలసిన అవసరం సోవియట్ కమ్యూనిస్టు పార్టీకున్నది

గత దశాబ్దంలో జరిగిన సాంఘిక రాజకీయ మార్పులు నేటి సంతతినీ, భావిసంతతులనూ ప్రభావితంచేస్తాయి.

ఈ దశాబ్దం పెట్టుబడిదారీవ్యవస్థతో సాగే ఆర్థిక పోటీలో ఒక పెద్దమలుపు ఐయింది. సోవియట్ దేశపు ఆర్థికశక్తి రక్షణశక్తి నిర్ణయాత్మకముగా పటుతరమైన దశఅది.

గడచినదశాబ్దంలో సోవియట్ దేశం గొప్ప ఆర్థిక, శాస్త్రవిజ్ఞాన, సాంకేతిక ప్రగతిని సాధించింది. రాజకీసారంగంలో సామ్యవాద ప్రజాస్వామ్యం వికసించింది; దేశ జీవితంలో కమ్యూనిస్టు పార్టీపాత్ర పెంపొందింది. వ్యక్తిఆరాధనతత్వంపైన, దానిచుట్టూ శిలాలపైన పోరాటం సాగించి పార్టీ విజయం సాధించింది.

వ్యక్తి ఆరాధనతత్వం

వ్యక్తి ఆరాధన తత్వపు దుష్ఫలితాలను నిర్మూలించడంతో, పార్టీ ప్రజలు, సాధించిన విజయాలన్నీ అప్రతిష్ఠపాలై ప్రజలెంచుకున్న చారిత్రిక మార్గం ఎంతవరకు సరియైనదనే శంక జనిస్తుందని సామ్యవాదానికి శత్రువులయిన వారుఆశపడ్డారు, కాని ఆఆశలు అడియాసలయ్యాయి.

విదేశాంగ విధానంలో గత దశాబ్దంలో, విభిన్న సాంఘిక వ్యవస్థల శాంతియుత సహజీవన లెనినిస్టుసూత్రాలశక్తి నిరూపితమైంది. అంతర్జాతీయముగా సోవియట్ దేశ పలుకుబడి బాగాపెరిగి, మనకాలపు ప్రధాన సమస్యల పరిష్కారంలో దానిపాత్రబాగా ఎక్కువయింది.

సామ్యవాద అభివృద్ధి నిరోధకులకు వ్యతిరేకంగా, శాంతిసామ్యవాదాలకై పోరాడే శక్తులన్నిటికీ సోవియట్ దేశం పెట్టనికోట అయింది.

శాంతి పోరాటం

సైద్ధాంతికరంగంలో గతదశాబ్దంలో ఘన విజయాలు సాధించబడ్డాయి, నేటి పరిస్థితులలో యుద్ధమూ శాంతీ సమస్యకు సృజనాత్మకమైన పరిష్కారం మార్క్సిజ - లెనినిజం సిద్ధాంత, ఆచరణలకు అమూల్యమైన దోహదం. కమ్యూనిజమూ శాంతీఅనేవి అవిభాజ్యమైనవి. సామ్యవాదం కోసమైపోరాటానికి శాంతి పోరాటం ముఖ్యావశ్యకం.

రివిజనిజం, పిడివాదం, సంకుచిత పాక్షికవాదం - వీటికి వ్యతిరేకముగా సోవియట్ కమ్యూనిస్టుపార్టీ సాగించే సైద్ధాంతిక పోరాటం మార్క్సిజం - లెనినిజాల సృజనాత్మక వికాసానికయి సాగేపోరాటం.

మార్క్సిజం - లెనినిజం, శ్రామిక వర్గ అంతర్జాతీయతా సూత్రాలపయి అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యత పటిష్ఠతకు మనపార్టీ చేయగలిగినదంతా చేస్తూంది. చైనా కమ్యూనిస్టు పార్టీకి వ్రాసిన లేఖలలో మన పార్టీ సోదరపార్టీల ఐక్యతను పటిష్ఠం చేయడం గురించి తన భావాలను ప్రకటించింది.

సామ్రాజ్యవాదులుమనపైసైద్ధాంతికంగా కూడా దాడి చేస్తున్నారు.

కమ్యూనిస్టు వ్యతిరేక శక్తులకు అమెరికన్ గుత్త వ్యాపార బూర్జువావర్గం నాయకత్వం వహిస్తూంది. రాజకీయ రంగంలోనే కాక సైద్ధాంతికరంగంలో కూడా అమెరికన్ సామ్రాజ్యవాదమే యీ నాయకత్వం వహిస్తూంది.

కమ్యూనిస్టు, బూర్జువా భావాల శాంతియుతసహజీవనమన్నట్లయితేమన వ్యతిరేకుల చేతుల్లో కీలుబొమ్మలై, శ్రామిక ప్రజల ప్రయోజనాలను దెబ్బకొట్టడమన్న మాట. సిద్ధాంతాల శాంతియుత సహజీవనం ఎన్నడూ లేదు, ఉండజాలదు. విరుద్ధవర్గాలున్నంత కాలమూ వర్గ పోరాటముంటుంది.

జవుళిమిల్లుల ఉత్పత్తులు

బొంబాయి, జూన్ 24

దేశములోని జవుళి మిల్లులు 1968 మే నెలలో 75 మిలియను కిలోగ్రాముల నూలు, 377 మిలియను మీటర్ల నూలు వస్త్రాలు ఉత్పత్తిచేశాయని, ఆ నెలాఖరుకు జవుళి మిల్లులవద్ద 1.4 లక్షల మెట్రిక్ టన్నుల నూలు వస్త్రాలు అమ్ముడుకానిది 1.37 మొదటి నేత్ల వస్త్రాలు అమ్ముడు పోయి బట్వాడా కానివి నిలవ ఉన్నాయని భారత ప్రభుత్వ టెక్స్‌టైల్ కమీషన్ కు కార్యాలయము ప్రకటించింది.

బంగారం కంట్రోలు నిబంధనల అమలు

సాఫీగా కొనసాగడానికి కొన్ని సవరణలు

న్యూఢిల్లీ, జూన్ 24

బంగారము కంట్రోలు నిబంధనలకు కొన్ని సవరణలు నేటినుంచి జూన్ 24, 1968 అమలులోకి వస్తాయనీ సవరించిన నిబంధనలు 1968 జూన్ 24వ తేదీ భారత ప్రభుత్వ అసాధారణ గెజెటులో ప్రచురించారని కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖ తాలూకు ఆర్థికవ్యవహారాలశాఖ నేడొకపత్రికా ప్రకటనలో తెలియచేసింది. ఆ ప్రకటనలో ఇంకా ఇలా ఉంది; "బంగారం కంట్రోలు నిబంధనల అమలు రీత్యా గణించిన అనుభవము దృష్ట్యానూ ఎదురొచ్చినటువంటి కొన్ని ఇబ్బందులను తొలగించడానికి ఆ సవరణలు చేయబడ్డాయి.

బంగారము శుద్ధిచేసే కేంద్రాల సౌకర్యాలు ప్రస్తుతసా లేని ప్రాంతాలలో విద్యుచ్ఛక్తితో పనిచే నిట్టి కేంద్రాలు కొన్నిఏర్పాటుచేయడానికి లైసెన్సులు ఇవ్వడానికి యీ సవరణలో అవకాశము కల్పించబడింది. ప్రస్తుతము పనిచేస్తున్న విద్యుచ్ఛక్తితో పనిచేసే వాటితో సహా అన్ని బంగారం శుద్ధిచేసే కేంద్రాలూ, ముందుముందు లైసెన్సు యిచ్చి నెలకొల్పబడేవీ, ఉత్పత్తిచేసే బంగారం 14 వన్నెలకు మించి ఏ సందర్భంలోనూ వుండరాదు. 14 వన్నెలు మించిన బంగారాన్ని తయారుచేస్తే అది చట్టవిరుద్ధం కాగలదు. అయితే కొన్ని ప్రత్యేక పరిస్థితులలో స్వచ్ఛమైన బంగారము వాడుక చేయవలసిన అవసరంవుండి, బంగారం వ్యవహారాల బోర్డు అనుమతి పొందిన సందర్భాలకు మినహాగా పైనిబంధన యితర సందర్భాలన్నింటికీ వర్తిస్తుంది. బంగారం శుద్ధిచేసే కేంద్రాలలోనూ, బంగారం వ్యాపారులవద్ద ప్రస్తుతంగల బంగారం నిలవలు, ఉత్తరోత్తరా వారు సేకరించే బంగారం ఏడు రోజులలోగా 14వన్నెలకు మించని బంగారం క్రింద మార్చివేయాలి.

బంగారం శుద్ధిచేసే కేంద్రాలలో తయారయ్యే బంగారం పైన అధికార ముద్రలు వేస్తారు. అధికార ముద్రల తాలూకు వివరాలు సాధ్యమైనంత త్వరలో ప్రకటిస్తారు. ఆభరణాలు తయారు చేయటానికీ, అత్యవసర పారిశ్రామిక అవసరాలకు వుపయోగించే బంగారం సప్లయిలక్రమబద్ధము, ప్రమాణీకరణలకు పై ఏర్పాట్లుచేయడంలో, బంగారం కంట్రోలు నిబంధనలకు లోబడి ఆభరణాలను ఉత్పత్తి చేయడానికీ, అత్యవసర పారిశ్రామిక అవసరాలకు వాడుక చేయడము సుగమం కాగలదు. ఆభరణాలకు మినహాగానూ లేక మూల బంగారము తయారీకి మినహాగా ఇతర వాటికి బంగారం వాడుక చేయవలసి వస్తే బంగారము వ్యవహారాలబోర్డు అనుమతి పొందాలి.

బంగారము వ్యాపారులు వడ్డీ వ్యాపారులు తాకట్టు వ్యాపారులు వ్యాపార లావాదేవీలు కంట్రోలు విషయములో ప్రస్తుతము ఉన్న నిబంధనలకు వివరణలు ఇవ్వబడ్డాయి. ఆభరణాల తయారీ అమ్మకము బంగారు వస్తువులను తాకట్టు పెట్టుకుని అప్పులివ్వడము వేర్వేరు చోట్ల జరగాలి. తాకట్టు పెట్టిన వస్తువులను వాపసు ఇవ్వడములో ఎగవేతలులేక కంట్రోలు నిబంధనలు ఉల్లంఘించకుండా అదుపు ఉంచబడుతుంది.

బంగారము కోసము సోదాలు, బంగారము స్వాధీనము చేసుకోడం, నిబంధనలు ఉల్లంఘించిన సందర్భాలతాలూకు పత్రాలు అనుమానాస్పదమైనరికార్డు వీటికి సంబంధించినసేరాల విషయములో అవసరమైన వివరణలు ఇవ్వబడ్డాయి.

జాతీయ సైనిక విద్యార్థులకు పర్వతారోహణలో శిక్షణ

న్యూఢిల్లీ, జూన్ 24

జాతీయ సైనిక విద్యార్థులకు పర్వతారోహణలో శిక్షణ యివ్వడానికి అనుభవజ్ఞులైన షిర్పాల సహకారాన్ని తీసుకోడానికి రక్షణ శాఖ అధికారులు నిర్ణయించారు.

ఎంచుకున్న సైనిక విద్యార్థులకు మొదట కాశ్మీరులో శిక్షణ యివ్వబడుతుంది. అందునిమిత్తం షిర్పాలను కొందరిని అధ్యాపకులుగా నియమించారు. తర్వాత ఈ శిక్షణ యితర ప్రత్యేక జాతీయ సైనిక విద్యార్థి శిబిరాలకు విస్తరింప చేయబడుతుంది.

నాటక సంఘాలచే క్రొత్త నాటికల ప్రదర్శన

వైజ్ఞానిక పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆర్థిక సహాయం

న్యూఢిల్లీ, జూన్ 24

1968-64వ సంవత్సరంలో క్రొత్త నాటికలు తయారుచేసి ప్రదర్శించేందుకు నాటక సంఘాలకు కేంద్ర ప్రభుత్వ వైజ్ఞానిక పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ ఆర్థిక సహాయం అందజేస్తుంది. నాటకాలకే కాక సంగీత రూపకాలు ప్రదర్శించేందుకు కూడా నాటక సంఘాలకు ఇటువంటి సహాయం అందజేయబడుతుంది.

ఇలా అందజేసేసహాయం రు.5000 లు ఉంటుంది, ఈ విషయం తమ రాష్ట్రాలలో అర్హత సంపాదించిన నాటక సంఘాలకు తెలియ చేయవలసిందిగా ఈ మంత్రిత్వశాఖ ఒక లేఖలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. ఈ పథకం క్రింద క్రొత్త నాటికల ప్రదర్శనకు మాత్రమే ఆర్థిక సహాయము చేస్తారు. అంతేకాక ఆ నాటికలు ఇందు నిమిత్తం ఇంతకు ముందే దరఖాస్తు పెట్టుకొన్న మరో నాటక సంఘము చేపట్టిన నాటికలై ఉండకూడదు.

ప్రస్తుత అత్యవసర పరిస్థితి దృష్ట్యా దేశభక్తి కథా వస్తువుగా తీసుకొని క్రొత్త నాటికలు తయారుచేసి ప్రదర్శించే విషయం పరిశీలించాలని నాటక సంఘాలకు సూచించడమైంది.

ఇందుకు సంబంధించిన ఇతర వివరాలు రాష్ట్ర ప్రభుత్వ విద్యా శాఖకు వ్రాసి తెలుసుకొన వచ్చును.

అఖిల భారత భాషల మహాసభ

జులై 22 న ప్రారంభం

హైద్రాబాదు, జూన్ 24

దేశంలోని 14 భాషల రచయితలనందరినీ ఒకే వేదికపైకి తీసుకరావాలన్న ఉద్దేశ్యంతో జులై 22 న అఖిల భారత భాషల సదస్సు ఇక్కడ జరుగనున్నది. దక్షిణ భారత హిందీప్రచార సభవారు ఈసదస్సును ఏర్పాటు చేస్తున్నారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ రామ్‌ధారి దినకర్ ఈ సభకు అధ్యక్షత వహించగలరని తెలుస్తున్నది.

తెలుగు, ఒరియా, మలయాళం, కన్నడ, సంస్కృతం, తమిళం, మరాఠి ఇంకా ఇతర భాషలకు ప్రముఖరచయితలు ప్రాతినిధ్యం వహిస్తారు. సంస్కృత భాష తరఫున శ్రీ కె. లక్ష్మణశాస్త్రి, ఉర్దూ తరఫున మసూద్ హుసేన్ ఖాన్ ప్రాతినిధ్యం వహిస్తారు.

మధ్య ప్రాచ్యంలో చమురు గనులకై అన్వేషణ

ప్రణాళికా సంఘంచే గనులు ఇంధనమంత్రిత్వశాఖ ప్రతిపాదన పరిశీలన

న్యూఢిల్లీ, జూన్ 24

చమురు, సహజవాయు కమీషను విదేశీ సహకారంతో మధ్యప్రాచ్యంలో చమురుగనులకొరకై అన్వేషణ జరపడానికి సంబంధించిన అనేక, ఇంధన మంత్రిత్వశాఖ ప్రతిపాదనను ఈ నెల 21 వ తేదీన ప్రణాళికా సంఘం పరిశీలించింది.

ఇరాన్‌లో సముద్ర తీరానికి దూరంగాఉన్న కొన్ని ప్రాంతాలలో చమురుగనులను వినియోగంలోకి తీసుకొని రావడానికివిదేశీవర్గాలకు ఇరాన్ ప్రభుత్వం అవకాశం కల్పించింది.

భారతప్రభుత్వ గనులు, ఇంధనం మంత్రిత్వశాఖ ప్రతిపాదనకు సంబంధించిన వివిధఅంశాలపై చర్చ జరిపిన పిమ్మట ప్రణాళికా సంఘం ఈ విషయంలో తమ తుదిఅభిప్రాయం చెప్పడానికి ఇంకా పూర్తి సమాచారం అందవలసి ఉన్నదని అభిప్రాయపడ్డది. ఈ విషయమై వివరణాత్మకమైన సమగ్రపరిశీలన జరిపి, పూర్తి సమాచారం అందచేయవలసిందిగా ఈ సంఘం గనులు, ఇంధనం మంత్రిత్వశాఖనుకోరింది.

పూర్తి సమాచారం అందినపిమ్మట ఈవిషయమై పునఃపరిశీలనజరిపి ప్రణాళికా సంఘం సిఫార్సులు చేస్తుంది.

భారతదేశంలో నానాటికీ విస్తృతం అవుతున్న చమురు శుద్ధికర్మాగారాలకు అనుకూల పరతులపై ముడిచమురు అవిచ్ఛిన్నంగా సరఫరా కాగల వనరులను సమకూర్చడమే గనులు, ఇంధనం మంత్రిత్వశాఖ ప్రతిపాదన యొక్క లక్ష్యం.

అలహాబాదులో గంగాతీర మందు 3 మహాయజ్ఞాలు

అలహాబాద్, జూన్ 24

ప్రపంచశాంతికి, ఆధ్యాత్మికతా విస్తరణమే ఉద్దేశిస్తూ జూన్ 27 నుండి యిక్కడ గంగాతీరాన మహారుద్ర, మహాశక్తి, మహావిష్ణు యజ్ఞాలు జరపబడనున్నాయి.

ఈయజ్ఞాలు సచ్చాబాబా ఆశ్రమం ఆధ్వర్యాన జరుగుతాయి. ఆ క్రమంలో మూడు సంవత్సరాలుగా సాగుతున్న అఖండకీర్తన ముగింపుకూడా ఈ మహాయజ్ఞాల సమయంలోనే కలసివస్తుంది.

ఈ మహాయజ్ఞాలు మూడింటితో పాటు తాత్విక గోష్ఠులు, రామాయణోపన్యాసాలు, వేదసభలు కూడా జరుగుతాయి.

ఈ యజ్ఞక్రతువులు విజయవంతం కావాలని ఆశిస్తూ కేంద్ర ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, రాజస్థాన్ గవర్నర్ డా॥ సంపూర్ణానంద్‌లు శుభాకాంక్షలు అం[illegible]

జర్మనీ ఏకీకరణకు ఇప్పుడు అవకాశంలేదు

ప్రసిడెంట్ కెన్నడీ వివరణ

బాన్, జూన్ 24

ప్రసిడెంట్ కెన్నడీ ఇచ్చట పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ జర్మనీ ఏకీకరణకు సమీప భవిష్యత్తులో ఎట్టి అవకాశంలేదని, జర్మన్ ప్రజల అభిప్రాయాన్నిబట్టి ఇట్టి అవకాశము ముమ్ముందు కల్పించే సంకల్పంఉన్నదని చెప్పారు.

బెర్లిన్‌కుయునైటెడ్ స్టేట్సుఇచ్చిన గ్యారంటీని ప్రస్తావిస్తూ 1961 వేసవిలో ఉన్నంత చెడుగా ప్రస్తుతము బెర్లిన్ నగర పరిస్థితి లేదన్నారు.

వచ్చే నెల మాస్కోలో ప్రారంభం కానున్న అణుపరీక్షల నిషేధ సంప్రదింపులు అణుఆయుధాల నిర్మూలనకు సరియైన పద్ధతి వచ్చేన్నారు.

రాజకీయ, సాంస్కృతిక రంగాలను ప్రభావితం చేస్తున్న కజక్ మహిళలు

మహత్తర అక్టోబరు విప్లవం విజయవంతం కావటంతో కజక్ స్వయం పాలక సోవియట్ సోషలిస్టు రిపబ్లికు అవతరించింది. "సమాజ అభివృద్ధి చెందాలి అంటే ఒక్క మహిళకైనా పరాధీనత అన్నది ఉండకూడదు. ఆర్థిక వ్యవస్థలోనూ పురుషులతోపాటు సరిసమానముగా మహిళలు ముందజవెయ్యాలి. రాజకీయంగాను, సాంఘికంగాను స్త్రీలకు, పురుషులకు సమాన పౌరసత్వాధికారాలు ఉన్నాయి" అని, ఆ రిపబ్లికు అనుశాసించింది.

జీవనరంగా లన్నింటిలో స్త్రీలకు పురుషులతో సమానాధికారం, ప్రతి పక్షి నిర్ధించట తో మహిళలు, సాంఘికోత్పాదనా రంగంలోను, ప్రభుత్వ నిర్వహణములోను ప్రముఖపాత్రను నిర్వహించడం మొదలు పెట్టారు. పారరోగ్య సౌకర్యాలు, పనిచేసుకొనే అవకాశాలు, అనుకూల వాతావరణం ఉండటంతో విజ్ఞానశాస్త్రం, సంస్కృతి, కళారంగాలను మహిళలు ప్రభావితం చెయ్యగలిగారు.

కజక్ రిపబ్లిక్ సృజనాత్మక ప్రగతికి ఒరవడి దిద్దుతున్న మహిళలు ఎంతోమంది ఉన్నారు.

రిపబ్లికులో వివిధ వృత్తులలో నియుక్